పేరు కాలానికై ప్రత్యేక నరుకు
గరకరంగుల డిజైన్లలోను, పేడ్‌లలోను
ప్రింటెడ్‌లాన్, వాయిల్, కామ్‌బిక్
మరియు
PRINTED COTTON SAREES
ప్రింటెడ్ కాటన్ చీరలు
బుల్‌చంద్ & కో
'సిల్క్ ప్యాలెస్', ఆబిడ్‌రోడ్
ఫోన్ నెం: 4288
(Khan & Sons)

Reg. No. H-634 200 705 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

వీనస్ డ్రెస్సెస్
అందమైన టిస్సు రెడిమేడ్ దుస్తులను తయారు చేయువారు.
H. O. విజయవాడ
బ్రాంచీ
3407 రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్

సంపుటి 3 హైదరాబాద్: ఆదివారం 2-3-1958 సంచిక 232

శిఖరాగ్ర చర్చలకు ముందు విదేశాంగ మంత్రుల సమావేశం

:0:

పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనకు రష్యా సమ్మతి

పారిస్, మార్చి 1

శిఖరాగ్ర సమావేశానికి ముందు దానిలో చర్చించదగిన విషయాలను నిర్ణయించి ఒక కార్యక్రమావళిని రూపొందించటానికి గాను విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ఒక దానిని ముందు ఏర్పాటు చెయ్యాలన్న పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనను రష్యా అంగీకరించినట్టు ఫ్రెంచి విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది.

రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో ఈరోజున ఫ్రెంచిప్రభుత్వానికి పంపిన ఒక లేఖలో విదేశాంగ మంత్రుల సమావేశం ఒకటి వెంటనే ఏర్పాటు చేయబడాలనీ, ఆ దేశమయంలో రాయబారుల స్థాయిలో కూడా చర్చలు జరగాలనీ సూచించాడట.

గ్రోమికో వ్రాసిన లేఖను పారిస్‌లోని సోవియట్ రాయబారి సెర్జీ వినోగడోవ్ ఈరోజు ఉదయం ఫ్రెంచి విదేశాంగ మంత్రి క్రిస్టియన్ పినోకు అందజేశాడు.

శిఖరాగ్ర సమావేశానికి సంబంధించిన కార్యక్రమావళి నిర్ణయించటం, సమావేశంలో పాల్గొనవలసిన రాజ్యాల ఎన్నిక ఇత్యాది పరిమిత లక్ష్యాలతో మాత్రమే విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలని గ్రోమికో తన లేఖలో పేర్కొన్నాడట.

శిఖరాగ్రచర్చలకు సంబంధించి ఇటీవల సోవియట్ ప్రధాని బుల్గానిన్‌కు, పశ్చిమ రాజ్యాల అధినేతలకు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల విషయం పాఠకులకు విదితమే.

రష్యా మొదట విదేశాంగ మంత్రుల సమావేశం అవసరం లేకుండా శిఖరాగ్ర చర్చలు సాగించుకోవచ్చునని అన్నది.

బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా దేశాల వారైతే శిఖరాగ్ర చర్చలకు ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరిగితీరాలని అన్నారు. కాని ఇటీవల ఐక్యరాజ్యసమితి కొంత మార్చుకొని విదేశాంగ మంత్రుల సమావేశం తప్పనిసరిగా జరగవలసిన అవసరం లేదనీ, శిఖరాగ్ర చర్చలకు సంబంధించిన కార్యక్రమావళిని రాయబారుల స్థాయిలో నిర్ణయించుకోవచ్చునని అన్నారు. దీనితో పట్టుదలలు కొంత సడలి ఉభయ వర్గాల మధ్య కొంత అనుకూల వాతావరణానికి అవకాశం ఏర్పడినది.

శిఖరాగ్ర సమావేశాన్ని జరపాలన్న సూచనను సోవియట్ ప్రధాని బుల్గానిన్ తొలిసారిగా గత డిసెంబర్ నెలలో పశ్చిమ రాజ్యాల వారికి వ్రాసిన లేఖలో ప్రతిపాదించాడు. పారిస్‌లో 'నాటో' రాజ్యాల సమావేశం జరుగబోతున్న సమయంలో ఈ ప్రతిపాదన చేయటం జరిగింది.

శిఖరాగ్ర సమావేశం రెండు, మూడు నెలల్లో జరగాలని గత జనవరిలో బుల్గానిన్ తిరిగి మళ్ళీ లేఖలు వ్రాశాడు

ఆజాద్ సంస్మరణార్థం....

మద్రాస్, మార్చి 1

స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సంస్మరణార్థం మద్రాస్ శాసనసభ ఈ రోజున తన కార్యక్రమాన్ని అరగంట నిలిపివేసినది. సభ్యులంతా లేచి నుంచుని ఒక నిమిషంపాటు నిశ్శబ్దాన్ని పాటించారు.

ఎర్నాకులం అల్లర్లు

ఉభయపక్షాల మధ్య ఒప్పందం

త్రివేండ్రమ్, మార్చి 1

ఎర్నాకులంలో ఇటీవల కొద్ది రోజులుగా జరుగుతున్న సంఘటనలకు హేతు భూతమైన సమస్యలపై ఒక ఒప్పందం కుదిరినట్టు అధికారికంగా నేడు ప్రకటించబడినది.

రవాణా మంత్రి శ్రీ టి. వి. థామస్ నిన్నరాత్రి ఎర్నాకులం పౌర సంఘంలో జరపిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరినదట.

బహిరంగ విచారణతో పాటు, ఫిబ్రవరి 27వ తేదీన అరెస్టయిన విద్యార్థులందర్నీ విడుదల చేయటానికీ, అరుగురు రవాణా ఉద్యోగులను సస్పెండ్ చేయటానికీ ప్రభుత్వం అంగీకరించినది. అల్లర్లలో పాల్గొన్న విద్యార్థులపై ఇక ఎటువంటి చర్యలు తీసుకోక పోవటానికి కూడా ప్రభుత్వం అంగీకరించినది.

మద్రాస్ బడ్జెట్‌లో 105 లక్షల లోటు

భర్తీ చేయటానికి మూడు కొత్త పన్నులు

మద్రాస్, మార్చి 1

1958-59 మద్రాస్ రాష్ట్రబడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు అసెంబ్లీలో మూడు కొత్తపన్నుల ప్రతిపాదనలు చేశారు.

8 వేల రూపాయలకు మించిన వ్యవసాయ ఆదాయాలపై కొత్తగా పన్ను విధించటం అన్నది శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన ప్రతిపాదనలలో మొదటిది. డైనిల్ ఆయిల్‌పై అమ్మకం పన్నును గ్యాలన్‌కు 25 నయాపైసలు హెచ్చించటం అన్నది ఆయన చేసిన రెండవ ప్రతిపాదన. మూడవ ప్రతిపాదన వినోద పన్నును హెచ్చించటానికి సంబంధించినది.

ఈ మూడు పన్నుల ప్రతిపాదనల ఫలితంగా వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో 105 లక్షల రూపాయల వరకు ఉంటుందనుకొన్న లోటు పూర్తిగా భర్తీ కావటమే గాక, లాంఛన ప్రాయంగా 15 లక్షల మిగులు కూడా తేగలదని ఆర్థిక మంత్రి అంచనా వేశారు

ప్రస్తుత పన్నుల రేట్ల ప్రకారం వచ్చే సంవత్సరం ఆదాయం 6370 లక్షల రూపాయలవరకు ఉండగలదని, వ్యయం 6375 లక్షల రూపాయలవరకు ఉంటుందని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు

ప్రతి ఎకరంలో అదనంగా మరో బస్తా ధాన్యం పండిస్తే....

ఆహారకొరత తీరిపోతుందని ముఖ్యమంత్రి

హైదరాబాద్, మార్చి 1

ఆహార కొరత విషయాన్ని ప్రజలు ఏ మాత్రంగాని అలక్ష్యం చేయక దిగుమతులద్వారా ఏటా భారత దేశం వ్యయపరచవలసి వస్తున్న నూరుకోట్ల రూపాయలను ఆదా చెయ్యటానికి తీవ్రంగా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ అన్నారు.

హైదరాబాద్ ప్రాథమిక సంఘం, వ్యవసాయ, పళ్ళతోటల సంఘాల ఆధ్వర్యాన నగరంలో సమిష్టిగా ఏర్పాటు చెయ్యబడిన ప్రాథమిక పళ్ళ ప్రదర్శనానికి ముఖ్యమంత్రి ఈ రోజున ప్రారంభోత్సవం జరిపారు. దేశంలో ఇరిగేషన్ సౌకర్యాలు కలిగి ఉన్న ప్రతి ఎకరంలోను అదనంగా మరొక బస్తా ధాన్యం కనుక పండించటం జరిగితే ఆహార సమస్య పరిష్కారమై పోతుందని ముఖ్యమంత్రి అన్నారు ప్రతి వ్యక్తికూడా తన ఇంటి ఆవరణంలో ఎంతవరకు చోటుంటే అంతవరకు పళ్ళుగాని, కూరగాయలుగాని తప్పని సరిగా పండించాలని ఆయన సూచించారు.

ప్రదర్శనానికి వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఉత్తమ తరగతికి చెందిన పళ్ళకు బహుమతులు ఇవ్వబడినవి.

మద్రాసు, మార్చి 1

శ్రీ ఆజాద్ మృతికి సంతాప సూచకంగా నేడు మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అరగంటసేపు వాయిదా వేయబడింది.

లోక్‌సభలో ఆర్థిక బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

వచ్చే సంవత్సరానికి (1958-59) గాను తాము చేసిన కొత్త పన్నుల ప్రతిపాదనలను అమలుపరిచే నిమిత్తం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ఆర్థిక బిల్లును ప్రవేశ పెట్టారు.

మంగ్లా డామ్‌కు 2 1/2 కోట్లు

పాక్ బడ్జెట్‌లో కేటాయింపు

కరాచీ, ఫిబ్రవరి 28

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో నిర్మింపబడుతున్న మంగ్లా డామ్‌కు వచ్చే ఆర్థిక సంవత్సరంలో రెండున్నర కోట్ల రూపాయలు ఖర్చు చేయదలచినట్లు పాకిస్తాన్ బడ్జెటులో పేర్కొనబడినది. ఈ సంవత్సరంలో ఖర్చు పెట్టబడుతున్న ఒకటిన్నర కోట్ల రూపాయలకు అదనంగా పై మొత్తం ఖర్చు చేయబడుతుంది.

డామ్‌కు సంబంధించిన పరిశీలన పూర్తయిందనీ, అప్పుడే చిన్న చిన్న పనులుజరుగుతున్నాయనీ వివరించబడినది. 8 మొదలుపడి 10 సంవత్సరాల లోగా పని పూర్తిగా అగలదట.

బస్సు డ్రైవర్ అరెస్టు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 1

గత నెల 24 వ తేదీన అనంతపురం జిల్లా పెనుకొండవద్ద 89మంది ప్రాణాలను బలిగొన్నబస్సుప్రమాదం గురించి, పలుకు బలమైన గాయాలు తగిలినందున డ్రైవరు వివరాలు చెప్పగల స్థితిలో లేడని నేడు రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు అన్నారు. డ్రైవరు అరెస్టుచేయబడినాడనీ, తలకు తగిలిన గాయాలకు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడనీ గూడా ఆయన వెల్లడించారు.

శ్రీ రామాచారి (కాంగ్రెస్-అనంతపురం) ప్రమాదం గురించి పూర్తి వివరాలు కోరుతూ ఒక ప్రతిపాదన చేయగా శ్రీ సంజీవరెడ్డి పై వివరాలు వెల్లడించారు.

బహుశా ఇంతటి ఘోరమైన ప్రమాదం ఇదివరకు జరిగి ఉండలేదనీ, ప్రమాదానికి సంబంధించిన వివరాలు కడు హృదయవిదారకంగా ఉన్నాయనీ ముఖ్యమంత్రి అన్నారు. 89మందికంటె ఎక్కువ మంది ఎక్కి కూడని బస్సులో 51 మంది ప్రయాణికులున్నారనీ, వీరిలో ఎక్కువ మంది సేలం, మైసూరు జిల్లాల నుండి మదకశిర సమీపంలోని శ్రీ సాయిబాబా దేవాలయం చూడటానికి వచ్చిన వారనీ ముఖ్యమంత్రి అన్నారు. మరణించిన వారిలో 18 మంది పురుషులు, 17 మంది స్త్రీలు 9 మంది పిల్లలూ ఉన్నారు. ఇందులో 5గురి స్త్రీల శరీరాలను గుర్తు పట్టడం అసాధ్యమైపోయింది. అంత్యక్రియల చేయబోయేముందు శవాలన్నింటి ఫోటోలు వారుఫొటోలుతీసారు ప్రమాదం సాయంత్రం 6-30 గంటలకు జరిగిందనీ బస్సు మొదట ఒక ఈతచెట్టును గుద్దుకొని తరువాత భావి గోడకు తగిలి భావిలో పడిందనీ, డ్రైవరూ, కండక్టరూ గాయాలతో బతికి బయటపడ్డారనీ, సుమారు 80 మైళ్ళ వేగంతో బస్సు ప్రయాణం చేసిందనీ శ్రీసంజీవరెడ్డి గారు వెల్లడించారు.

ప్రమాదం జరిగిన రోజున బస్సున మామూలుగా నడిపే డ్రైవరు గాక సక్రమమైన లైసెన్సుగల లారీడ్రైవరు నడిపాడట.

ప్రమాదానికి ఎవరు బాధ్యులో పరిశీలన పూర్తి అయిన తరువాత గా చెప్పలేము అని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఉప్పు పరిశ్రమ అభివృద్ధికి పథకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

ఉప్పుపరిశ్రమను అభివృద్ధి చేయటానికీ, ఉప్పుపరిశ్రమ వృత్తిగా బతుకుతున్నవారి సంక్షేమానికి, ఉద్దేశింపబడిన కొన్ని పథకాలను భారత ప్రభుత్వానికి కేంద్ర ఉప్పుపరిశ్రమబోర్డు నేడు సిఫార్సుచేసింది.

ఉప్పుపరిశ్రమాభివృద్ధి, ఉప్పుపన్నుల వినియోగం మొదలైన విషయాలలో ప్రభుత్వానికి ఈబోర్డు సలహాలిస్తుంది.

దేశంలో వివిధ ఉప్పు ఉత్పత్తి కేంద్రాల సలహాసంఘాలు సమర్పించిన పథకాలను ఈబోర్డు పరిశీలించి కొన్ని పథకాలను ప్రభుత్వానికి సిఫార్సు చేసింది

ఉప్పు ఉత్పత్తిచేయబడే ప్రాంతాలలో రహదారి సౌకర్యాలు, సమూనా ఉప్పు ఉత్పత్తి కేంద్రాల అభివృద్ధి, గృహ సౌకర్యాలు, నీటివసతి, విద్యాలయాలు మొదలైన కార్మికసంక్షేమ కార్యక్రమాలు ప్రధాన పథకాలలో సూచించబడినవని నేడిక్కడ వెలువడిన అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

హైదరాబాద్, మార్చి 1

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ నిన్నటిదినం ఇక్కడి నగరంలోని ప్రాంతీయ కార్మిక పరిశోధనాలయాన్ని ఉద్ఘాటించారు.

కాశ్మీర్ సమస్యపై ముస్లిమ్ శాసన సభ్యుల అభిప్రాయాలు

త్వరలో లక్నోలో ఒక ప్రత్యేక సమావేశం

లక్నో, మార్చి 1

కాశ్మీర్ సమస్యపై భారతదేశంలోని ముస్లిమ్‌ల అభిప్రాయాలు వ్యక్తం చేయటానికిగాను పార్లమెంట్ రాష్ట్ర శాసన సభలలోని ముస్లిం సభ్యులు ఒక సమావేశాన్ని ఒక దానిని లక్నోలో ఏర్పాటు చేయబోతున్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు, ఉత్తర ప్రదేశ్ ఆర్థిక మంత్రి అయిన హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఈ విషయాన్ని వెల్లడించారు.

దేశంలోని అన్ని ప్రాంతాల నుండి అన్ని పార్టీలకు చెందిన సుమారు వంద మంది సభ్యులు సమావేశానికి హాజరు కాగలరని భావించబడుతున్నది.

నేడిక్కడ జరిగిన యు. పి. ముస్లిం అసెంబ్లీ సభ్యుల సమావేశంలో గత కొన్ని వారాలుగా సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్న అడ్‌హాక్ ఆహ్వాన సంఘం రద్దు చేయబడి దానిస్థానంలో యు. పి. రాష్ట్ర శాసన సభ్యులైన 46 మందిలో మరో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది.

యు పి. న్యాయశాఖా మంత్రి శ్రీ సయ్యద్ జ అలీజహీర్ ఉపాధ్యక్షులుగాను, అసెంబ్లీ సభ్యుడు ఖాన్ మహమ్మద్ ఖాన్ కార్యదర్శులుగానుఎన్నుకోబడ్డారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

ఖైదీల విషయంలో పార్టీ తేడాలు లేవు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 1

రాష్ట్రంలో రాజకీయ ఖైదీలుగానీ, కమ్యూనిస్టు ఖైదీలుగానీ లేరని నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వెల్లడించారు.

ఖైదీలకు, రాజకీయ పార్టీలకు గల సంబంధాలను ప్రభుత్వం గుర్తించటం లేదనీ, ఖైదీలు తమ ఇష్టం వచ్చిన రాజకీయ పార్టీలను అభిమానించ వచ్చుననీ, ఖైదీలను కాంగ్రెస్ ఖైదీలు గానూ కమ్యూనిస్టు ఖైదీలుగానూ వర్గీకరించలేదని శ్రీ న్యాయశాఖా మంత్రి తరఫున ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

గత సంవత్సరం ఆగస్టు 15 వ తేదీన 5 వేల ఇతర ఖైదీలతో పాటు 87 మంది కమ్యూనిస్టు ఖైదీలనుకూడా విడుదలచేసిన విషయాన్ని పేర్కొంటూ జైళ్ళలో ఇంకా ఎంతమంది కమ్యూనిస్టుఖైదీలున్నారని శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు, జైళ్ళలో కమ్యూనిస్టుఖైదీలంటూ ఎవరూ లేరనీ, కమ్యూనిస్టులు వదలిపెట్టవలసిందిగా కోరిన పది పదకొండుమంది ఖైదీలు మాత్రమే జైళ్ళలో ఉన్నారనీ ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు

చేనేత పరిశ్రమకు పెట్టుబడి సంస్థ

చేనేత సహకార సంఘాలకు పరపతి సౌకర్యాలు కలుగజేసి, ప్రత్యేక సంస్థను నెలకొల్పే విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజర్వు బ్యాంకు ఆమోదం కోరిందని, ఈ విషయంలో ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయనీ, దేవాదాయ ధర్మాదాయశాఖా మంత్రి శ్రీ భగవంతరావుగారు అసెంబ్లీలో చెల్లడించారు

ఒక చేనేత పరిశ్రమకే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయటం అంతమంచిదనీ అందరి అభిప్రాయాన్ని రిజర్వు బ్యాంకు వెల్లడించిందనీ, గత జనవరి 26 వ తేదీన రిజర్వు బ్యాంకు ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వంతో సమావేశమైనట్లు జరిపాడనీ, రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనలు తనకు అంగీకారయోగ్యం కావని రిజర్వుబ్యాంకు తెలియపరిచిందనీ శ్రీ భగవంతరావుగారు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికీ, రిజర్వు బ్యాంకుకూ మరొక లేఖ వ్రాసిందనీ, ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ ఆయన అన్నారు.

చేనేత పనివారలకు ఉపయోగకరంగా, తెలంగాణా ప్రాంతంలో సమూనాలను తయారు చేసే రెండు కేంద్రాలను నిర్మించటానికి ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ శేషాద్రి (కాంగ్రెస్) గారి ప్రశ్నకు శ్రీ భగవంతరావుగారు సమాధానమిచ్చారు. ఈ కేంద్రాలలో ఒకటి హైదరాబాద్‌లోనూ, మరొకటి కరీంనగర్‌లోనూ నిర్మించబడతాయని కూడా ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రాంతంలో ఇటువంటి కేంద్రాలు 16 ఉన్నాయనీ, ఇందులో ఎనిమిదింటిని ఆంధ్ర చేనేత సహకార సంఘం నిర్వహిస్తున్నదనీ, సెస్‌ఫండు పథకం క్రింద మరో ఎనిమిది ఫ్యాక్టరీలు నిర్వహించబడుతున్నాయనీ ఆయన అన్నారు.

1956-57 సంవత్సరంలో నూతన సమూనాలు డిజైన్లు ఉపయోగించడంలోనూ, నూతన పరికరాలను ఉపయోగించడంలోనూ పర్యటనలుచేస్తూ చేనేత పని వారలకు శిక్షణ నివ్వటానికిగాను 22 మంది డిమాన్స్ట్రేటర్లు నియమింపబడ్డారని ఆయన అన్నారు.

అసెంబ్లీ సభ్యుల వసతిగృహ నిర్మాణం త్వరలో పూర్తి కానున్నది గనుక, హిల్ ఫోర్ట్ కేజీల్‌ను వసతిగృహంగా

(మిగతా 4వ పేజీలో)

హక్కుల సంఘం నివేదికలు

శాసనసభ ఆమోదం

హైదరాబాదు, మార్చి 1

హక్కుల తీర్మానాలపై అసెంబ్లీ హక్కుల సంఘం సమర్పించిన రెండు నివేదికలను నేడు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది.

సంపాదక లేఖ వ్రాసిన శ్రీ ఆర్. ఆర్. నిప్పాని, దానిని ప్రచురించిన పత్రికా ప్రచురణకర్తలపై హక్కుల తీర్మానం మొదటిది, అసెంబ్లీ స్పీకర్ ఒక సభ్యుడిపై చర్యతీసికొనటాన్ని శ్రీ నిప్పాని విమర్శించాడనీ, ఆవిమర్శను పత్రికాప్రచురణకర్త ప్రచురించారించాడనీ, ఆవిధంగా వారు అసెంబ్లీ హక్కులకు భంగకరంగా ప్రవర్తించారనీ మొదటి తీర్మానంలో ఉన్నది. అయితే శ్రీ నిప్పాని, పత్రికా ప్రచురణకర్త ఉభయులు క్షమార్పణ కోరుకొన్నారు, గనుక క్షమార్పణను అంగీకరించ వలసిందని హక్కుల సంఘం సిఫార్సు చేసింది.

రెండవతీర్మానం శ్రీ బావిలాల ప్రవేశపెట్టినది, ప్లానింగు మంత్రి ఉద్దేశపూర్వకంగా అసెంబ్లీలో తప్పు సమాచారం ఇచ్చాడని ఆ తీర్మానంలో ఉన్నది. సమాచారం అందజేయటంలో ఒక గుమాస్తాతప్పుచేశాడు గనుక, ఆ గుమాస్తా ఉద్దేశపూర్వకంగా చేయలేదుగనుక, హక్కుల భంగమేమీజరగలేదని రెండవ నివేదికలో పేర్కొనబడింది.

న్యూఢిల్లీ, మార్చి 1

రుమేనియా ప్రధాని శ్రీ చిర్కాస్టోయిన్ మార్చి 7వ తేదీన ఢిల్లీ వస్తున్నారు.

హిమాయత్‌నగర్‌లో పట్టపగలుదారిదోపిడి

కత్తితో బెదిరించి డబ్బు కాజేసిన వైనం

హైదరాబాద్, మార్చి 1

హిమాయత్‌నగర్‌లోని తెనాలి హోటలువద్ద నిన్న మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు బాపట్ల తాలూకాకుచెందిన ఒక వ్యక్తిని కత్తితో బెదిరించి 200 రూపాయలు కాజేశారు.

దోపిడి చేయబడ్డ వ్యక్తి బాపట్ల తాలూకాకు కనుకపు గ్రామస్థుడు. శ్రీ మిక్కిలి వీరయ్య. ఈయన కోర్టుపనులమీద హైదరాబాద్ వచ్చాడు. సుల్తాన్ బజార్‌లో గుడ్డలు కొనుక్కొని రిక్షాలో తెనాలి హోటలువద్దకు వచ్చాడట. రిక్షాలోనుంచి దిగి రిక్షావాడికి డబ్బు లిచ్చాడు అంతకుముందు రిక్షావెంటనే వచ్చిన ఇద్దరు వ్యక్తులలో ఒకడు వీరయ్య రుబంమీద చెయ్యివేసి కత్తిచూపించి జేబులోని పర్సు కాజేసి వెళ్ళిపోయాడట. పర్సులో మొత్తం రెండువందల రూపాయలు, 11 రెవెన్యూస్టాంపులు ఉన్నాయి.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. — స్టం.వి.

ఖర్చు తగ్గించి మిగులు చూపించటం గొప్పకాదు

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభం

హైదరాబాద్, మార్చి 1

రాష్ట్ర శాసనసభలో నేడు 1958-59 బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైనది.

చర్చను ప్రారంభించిన కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు ఆరోగ్యం, విద్యా, రవాణా మున్నగు వాటికి సంబంధించిన ఖర్చులను తగ్గించటం వల్లనే ఆర్థిక మంత్రి మిగులు బడ్జెట్‌ను ప్రతిపాదించగలిగారని అన్నారు. 1957-58 సంవత్సరానికి గాను పైళ్ళకులకు అసెంబ్లీ ఆమోదించిన కేటాయింపులను విపరీతంగా తగ్గించటం వల్ల ఖర్చు రిక్షాల్లకు తగ్గిందని, ప్రతి సంవత్సరం పెరిగిన కొత్త పన్నుల వల్ల మరో కోట్ల రూపాయలు లభించినవని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు.

రాష్ట్రాల సమస్యయం

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల సమస్యలు కాస్త మార్చి పరిచి ప్రస్తావిస్తూ, అప్పుడో కొన్ని పన్నుడో కొన్ని తీసుకొని వాటిని సమస్యను పరిష్కరించటానికి ఉపయోగించుకోవాలి ప్రయోజనం లేదు అని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సమస్యను గురించి సమగ్రంగా పరిశీలించటానికి ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించటం మంచిదని ఆయన సూచించారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రభుత్వోద్యోగులకు ఒకేవిధంగా జీతభత్యాలు చెల్లించటానికి ప్రభుత్వం పూనుకోవాలని కూడా ఆయన అన్నారు.

ఉద్యోగులకు చాలినంత జీతాన్ని లభింపజేయటం ప్రభుత్వారికే మంచిదని ఆయన అన్నారు.

తెలుగు రాష్ట్ర అధికార భాషగా ప్రవేశపెట్టడానికి ఇంతవరకు ఎట్టి చర్యలు తీసుకోనందుకు శ్రీ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. తమిళాన్ని అధికార భాషగా ప్రవేశపెట్టిన పొరుగు మద్రాసు రాష్ట్రాన్ని చూసైనా ప్రభుత్వం ఈ విషయంలో కొంత చొరవ చూపవలసిందని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు.

బడ్జెట్ ప్రసంగంలో కూడా సంస్థలను గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించక పోవటం శోచనీయమని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు.

(మిగతా 4వ పేజీలో)

ఉభయ నగరాలలో చేనేత వస్త్రాలు దొరికే ఏకైక కేంద్రం
ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సెంటర్
నాంపల్లి స్టేషన్ ఎదురుగా, హైదరాబాద్
మీకు కావలసిన అన్నిరకాల చేనేతవస్త్రాలు అందమైన డిజైన్లలోను, ఆకర్షణీయమైన రంగులలోను మావద్ద దొరుకును
(Jamsheed)

సిద్ధమకరధ్వజము
నరములకు పటుత్వము కండపుష్టి బలమునిచ్చును
స్వర్ణక్రవ్యాదరసము
చిరకాలాజీర్ణములను పోగొట్టును
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా
హైదరాబాద్ శాఖ: 4-1-430, టూలాబజార్, ఆబిడ్ రోడ్

సమస్త చేనేత మిల్లు వస్త్రములకు కేంద్రం
విజై సేల్స్ ఎంపోరియం
కపూర్‌చంద్ బిల్డింగ్స్, సుల్తాన్ బజార్, హైదరాబాద్
ఫోన్: 5427
(A.A.)

హేవిళంబినామ సంవత్సరం
ఆదివారం, మార్చి 2, 1958
ఫాల్గుణ శుద్ధ ఏకాదశి
ఏకాదశి ఉ॥ 8-30
పునర్వసు మ॥ 2-25
సూర్యోదయం రా॥ 10-9 మొ॥ 11-42 వ

ఆంధ్ర జనత

ఆదివారం, మార్చి 2, 1958

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యాన్ని గూర్చి విచారించటానికిగాను ఒక కమిషన్‌ను నియమించాలని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి ఇల్లా పాల్ చౌదరి లోక్‌సభలో ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదించకపోవటం విచారకరం. విద్యార్థులలో క్రమశిక్షణ లోపించటం అన్నది మనం పరిష్కరించవలసిన సాంఘిక సమస్యలలో ముఖ్యమైనదనటం నిర్వివాదాంశం. స్వాతంత్ర్య సముపార్జనానంతరం విద్యార్థులు క్రమశిక్షణకు విరుద్ధంగా సమ్మెలు, సత్యాగ్రహాలు, అల్లర్లు, ఇత్యాది ఒడుదుడుకు కార్యక్రమాలకు పూనుకొనటం అన్న ధోరణి మరింత ఉధృత రూపం దాల్చటం పరిసరి శోచనీయమైన విషయం. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమార్గం ఆలోచించాలంటే అది ఇటీవల ఉధృత రూపం దాల్చటానికి దోహదం చేసిన కారణాలేమిటో తెలుసుకొనటం అవసరం. ప్రత్యేకించి దీనికోసం ఒక కమిషన్ అవసరం అన్న ధోరణిలో విద్యాశాఖలో మంత్రి డాక్టర్ శ్రీమాలి తామే కొన్ని కారణాలను ఉల్లేఖించారు. ఈ సమస్య యొక్క లోతుపాతులను గుర్తించి ఆయన క్షుణ్ణంగా పరిశీలించబట్టే ఆయన అంత ధీమాగా మాట్లాడినారని భావించటానికి అస్కారంలేక పోలేదు.

అయితే, విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యానికి, దేశంలోని ఆర్థిక, సాంఘిక పరిస్థితులకు, విద్యా విధానానికి సన్నిహిత సంబంధం ఉన్నదన్న విషయాన్ని ఎవ్వరూ కాదనలేరు. పైగా, ఈ రోజుల్లో పెద్దలలోనే స్వధర్మ నిర్వహణ పట్ల క్రమక్రమంగా శ్రద్ధ క్షీణిస్తున్నది. పిల్లలు పెద్దలను అనుకరిస్తున్నారు. మరొక విషయం ఏమిటంటే గడచిన పది సంవత్సరాలలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాలలో అనేక మార్పులు వచ్చినవి. యువకులను కొత్త కొత్త ధోరణులు అనేకం ఆకర్షించినవి. కొత్త కొత్త ఆకాంక్షలు రేకెత్తినవి. కాని విద్యా విధానం మాత్రం పేసిన గొంగళి పేసినట్లుగానే ఉన్నదన్న మోస్తరుగా ఉన్నది. ఇటు ఉపాధ్యాయులుగాని, అటు తల్లి తండ్రులుగాని విద్యార్థులలో రేకెత్తిన నూతన ఆకాంక్షలను అర్థం చేసుకొని, తదనుగుణ్యంగా వారిని నడిపించలేక పోతున్నారు. పైగా, మన రాజ్యమే కాబట్టి, విద్య కంటికైనా, గుడ్డికైనా, ప్రభుత్వం బతుకు తెరువు చూపించకపోతుందా అన్న "ధీలాసా" కూడా ఎర్రమగా ఏర్పడి ఉన్నట్టు కనిపిస్తున్నది. ఈ ధీలాసాకు ఎం.ఎల్.ఏ. లు చేస్తున్న దోహదం ఇంతా అంతా అని చెప్పటానికి వీలు లేదు. ఇవన్ని విద్యార్థుల దుర్నడతలకు కొద్దో గొప్పో దోహదం చేస్తున్నవన్న విషయం అందరికీ తెలుసు. అయితే, ఈ విధంగా ఎవరికి తోచినట్లు వారు కొన్ని సిద్ధాంతాలను వ్యక్తీకరించటం వల్ల ఈ సమస్య పరిష్కారం కాదు. ఈ సమస్య యొక్క లోతు పాతులను వివిధ కోణాలనుంచి పరిశీలించి, తన్నివారణోపాయాలను సూచించటానికి ఒక కమిషన్‌ను నియమించటం వల్ల నష్టం ఏమీ ఉండదని నిశ్చయంగా చెప్పవచ్చును.

శాసనసభలలో షెడ్యూల్డ్ తరగతులకు రిజర్వేషన్ గడువు

పెంచే విషయంపై శ్రద్ధగా ఆలోచిస్తామని పంత్ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

పార్లమెంటు లోను, శాసనసభలలోను షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారికి స్థానాలను రిజర్వు చేయటానికి సంబంధించిన ప్రస్తుత కాలపరిమితి పదేళ్ళకు మించి పెంచాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుందని హోమ్‌మంత్రి పండిట్ పంత్ నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారికి ప్రస్తుత పరిమితి ప్రకారం 1962 వరకు (అంటే ప్రస్తుత పార్లమెంటు రద్దయే వరకు) రిజర్వేషన్ కొనసాగుతుందనీ, అనటానికి ప్రభుత్వం ఈ విషయంపై దాని కిముందుగానే ఒక నిర్ణయం తీసుకొంటుందనీ శ్రీపంత్ అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం

సందేహాలు తీరిన తర్వాత సమావేశం ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 27

తెలంగాణా ప్రాంతీయసంఘ నిర్మాణం గురించి రాష్ట్రపతి పంపిన ఉత్తరువును రాష్ట్రప్రభుత్వం పరిశీలించిన వెంటనే ప్రాంతీయసంఘ సమావేశం ఏర్పాటు చేయబడుతుందని నేడు రాష్ట్రశాసనసభలో రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రకటించారు.

తెలంగాణా ప్రాంతీయసంఘంనిర్మాణాన్ని గురించి రాష్ట్రపతి ఇదివరకే ఉత్తరువులు జారీచేసినా ఇంతవరకు సంఘం ఎందుకు సమావేశం కాలేదని శ్రీ కె. ఎల్. నరసింహారావు (పి. డి. ఎఫ్) అడిగిన ప్రశ్నకు శ్రీ కళా వెంకటరావు పై సమాధానమిచ్చారు.

సంఘం ఎవరికే ఎక్కడ సమావేశ పరచ బడుతుందోకూడా శ్రీనరసింహారావు తెలుసుకొనగోరగా ఈ విషయంలో కొన్ని సందేహాలున్నాయనీ, సందేహాలు తీరిన తరువాత సమావేశం జరుగుతుందనీ ముఖ్యమంత్రి పహాన శ్రీ కళా వెంకటరావుగారు సమాధానమిచ్చారు.

పంజాబ్ బడ్జెట్‌లో 2 కోట్ల లోటు

భర్తీ చేయటానికి కొత్త పన్నులు

చండీఘడ్, ఫిబ్రవరి 27

1958-59 సంవత్సరానికి గాను పంజాబ్ ఆర్థికమంత్రి శ్రీ మోహన్ లాల్ నేడు రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో 2 06 కోట్ల రూపాయల లోటుచూపబడినది ఆదాయం అంచనాలు 47. 81 కోట్ల రూపాయలవరకు ఉంటే, ఖర్చు అంచనాలు 49 89 రూపాయల వరకు చూపబడినవి.

ఈలోటును పూడ్చటానికిగానుఆర్థిక మంత్రి కొత్తపన్నులను ప్రతిపాదించారు. తత్ఫలితంగా లోటు భర్తీ అయి 10 లక్షల రూపాయల వరకు మిగులు ఏర్పడ వచ్చునని అంచనా వేయబడినది

రాజ్‌కోట్, ఫిబ్రవరి 28

కచ్ స్థానిక జిల్లాబోర్డు ఎన్నికలలో మొత్తం 30 స్థానాలలో కాంగ్రెస్ 24 స్థానాలను గెలచిందని శుక్రవారం వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

అక్టోబర్ నుంచి రాష్ట్రంలో దశాంశ పద్ధతి తూకాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 28

వచ్చే అక్టోబరు నెల నుంచి ఎగుమతి పెన్నారు ప్రాజెక్టునుండి నీరు వదలబడగలదని నేడు రాష్ట్రశాసనసభలో ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రకటించారు. తుంగభద్ర ఎగువకాలువ పథకంలో భాగమైన మధ్య పెన్నారు ప్రాజెక్టు ఇదివరకే ఆరంభించబడిందని అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానంచెప్పారు. తుంగభద్ర ఎగువ కాలువ ప్రాజెక్టు అరంభించబడిన తరువాత నాలుగు సంవత్సరాలకు పూర్తికాగలదని కూడా ఆయన అన్నారు.

అంతకుముందు ఇరిగేషన్ మంత్రి తరఫున ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ ఎగువ పెన్నార ప్రాజెక్టువల్ల 12 వేల ఎకరాలభూమికి నీరు లభించ గలదనీ, అనంతపురంజిల్లాలోని రెండు చెరువులకు ఉపయోగకరమనీ మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు అన్నారు.

వచ్చే అక్టోబరు నెల మొదటి తేదీ నుండి ప్రభుత్వ దశాంశ పద్ధతి తూకపు రాళ్ళను ప్రవేశపెట్ట దలచిందని శ్రీ వానిరెడ్డి (కమ్యూనిస్టు) ప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చెల్లడించారు.

సహకార సంస్థల ద్వారా, ఇనుము, విద్యుచ్ఛక్తి, మోటారు పంపుసెట్లు, ఆయిల్ ఇంజన్ పంపుసెట్లు, ఇతర వ్యవసాయ పనిముట్లను వ్యవసాయదారులకు ప్రభుత్వం అందజేయదలచిందని ఒక సభ్యునిచే ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సమాధానమిచ్చారు.

రాష్ట్రంలో పండిన వాణిజ్య పంటలను సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారా ఎగుమతి చేయటానికి ప్రభుత్వం సంకల్పించిందని కూడా శ్రీ తిమ్మారెడ్డిగారు చెల్లడించారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో తెలంగాణా ప్రాంతంలో 17,750 ఎకరాల భూమిని సేద్యయోగ్యం చేయటానికి ప్రభుత్వం సంకల్పించినట్లు శ్రీ తిమ్మారెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెల్లడించారు. మొదట పంచవర్ష ప్రణాళిక కాలంలో 5,667 ఎకరాలు సేద్యయోగ్యం చేయబడిందని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు, ఒక శాశ్వత న్యాయమూర్తి, మరో ఇద్దరు తాత్కాలిక న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని శ్రీ ఎల్లమంద రెడ్డి (కమ్యూనిస్టు) ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ చెల్లడించారు.

ప్రభుత్వ కార్యాలయాలపై రాజధానికి వచ్చే అధికారులకు ప్రయాణఖర్చులు, దినభత్యం ఇవ్వటానికి హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలు మొదటి తరగతి నగరాలుగా ప్రకటించబడినవని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానమిచ్చారు.

ఖర్చు తగ్గించటానికిగాను మార్కెటింగ్ కమిటీలకు ఎన్నికలు జరిగే పద్ధతిని తొలగించామనీ, అందుకు బదులు నామినేషన్ పద్ధతిని ప్రవేపెట్టామని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెల్లడించారు.

హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘవ్యవహారాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 27

హైదరాబాదు వ్యవసాయ సహకార సంఘ వ్యవహారాలను గూర్చి ఈ రోజున మరల రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు జరిగాయి.

సహకార శాఖ మంత్రి నవాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ శ్రీ గోపాల కృష్ణారెడ్డిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ 1957 మార్చి 31 వ తేదీనాడు సదరు హైదరాబాదు వ్యవసాయ సహకార సంఘ నష్టం అంచనా 26.39 లక్షల రూపాయలని తెలిపారు. సంఘ పరిస్థితి సంతృప్తికరంగా లేదనే అభిప్రాయాన్ని కమిటీ వెలిబుచ్చిందని అన్నారు.

మంత్రి అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ ఈ కమిటీప్రభుత్వంచే నియమించబడినది కాదనీ, సంఘ డైరెక్టర్ల బోర్డే మూడు సంవత్సరాల కిందట ఒక ఉపసంఘాన్ని యేర్పరిచిందనీ ఆ ఉపసంఘం నివేదికను సమర్పించిందనీ, ఆ నివేదికను సభవారికి సమర్పించడం ఉచితంకాదని తలచబడిందనీ అన్నారు. 'హౌస్ ఏ. సి. ఏ ను రద్దు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిశ్చయించినతరువాత సంస్థ వ్యవహారాలను చూడడానికి ఒక స్పెషల్ ఆఫీసరు నియమించబడినాడు. ఆ తని [illegible] వ్యవ

జిల్లా వార్తలు

కొత్తగూడెం బొగ్గుగని ప్రమాదం

ఇనస్పెక్టర్ తనిఖీ

కొత్తగూడెం, ఫిబ్రవరి 26

ఇటీవల కొత్తగూడెం బొగ్గుగనివద్ద జరిగిన అగ్నిప్రమాదంగురించి పరిశీలన చేయటానికి గత ఆదివారంనాడు నెల్లూరునుండి గనుల ఇన్‌స్పెక్టర్ శ్రీ శంకరన్ ఇక్కడకు వచ్చారు. ప్రమాదంజరిగిన గని మూసివేసి చాలాకాలమయింది. అయితే ప్రక్కనేఉన్న గనులు సురక్షితంగా ఉన్నవా అన్న విషయాన్ని ఇన్‌స్పెక్టర్ పరిశీలించారు మంటలు పూర్తిగా ఆర్పివేయబడ్డవని అధికారులు ఇన్‌స్పెక్టర్‌కు తెలియపరిచారు. గని ముఖద్వారానికి నూరు గజాల దూరంవరకు పరిశీలనాధికారులు వెళ్ళారు అయితే ఆ ప్రాంతంలో కప్పు కూలిపోవటంవల్ల అంతకంటే ముందుకు వెళ్ళటానికి అవకాశం లేకపోయింది.

నిన్నటినుండి మిగతా గనులలో పని ప్రారంభించబడింది.

వెనుక 1283 వ సంవత్సరంలో కొత్తగూడెం బొగ్గుగనులలో ఒక ప్రమాదం జరిగింది. ఆ తరువాత ప్రమాదమంటూ జరగడం ఇదేనని వయసుమళ్ళిన కార్మికులు అంటున్నారు.

అయితే రెండోసారి ప్రాణనష్టమేమీ జరగకపోవటానికి రెండు కారణాలున్నవి. [illegible] ఎంతో కాలం క్రిందట గనిలో పని పూర్తికావటం, రెండవది ఆరోజు ఆదివారం కావటంవల్ల పనిస్థలాన్ని పూడదీసి కొద్దిమంది కార్మికులుకూడా గనిలో లేకపోవటం.

మఖ్తల్ తాలూకా యువజన కాంగ్రెస్ ఎన్నికలు

మరికల్, ఫిబ్రవరి 24

మఖ్తల్ తాలూకా యువజన కాంగ్రెస్ ఎన్నికలు మరికల్లు గ్రామంలో ఫిబ్రవరి 23న జరిగినవి. జిల్లా యువజన కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు శ్రీ రాజేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ అనంతరెడ్డిగారు అధ్యక్షులుగాను, శ్రీ జాఫర్ సలీమ్ కార్యదర్శిగాను, శ్రీ వెంకటరెడ్డి కోశాధిపతిగాను ఎన్నికైనారు. 11 గురు సభ్యులతో కార్యవర్గాన్ని యేర్పరచడమైనది. ప్రస్తుత సభవారు మౌలానా అజాద్, బులుసు సాంబమూర్తి గారల మరణానికి సంతాపం వెలిబుచ్చారు.

మఖ్తల్ తాలూకా రైతు కాంగ్రెస్

మరికల్, ఫిబ్రవరి 24

మఖ్తల్ తాలూకా రైతు కాంగ్రెస్ ఎన్నికలు ఫిబ్రవరి 23 న మరికల్‌లో జరిగాయి. శ్రీ హసన్ మహమ్మద్ పహిల్వాన్ అధ్యక్షత వహించారు.

శ్రీ భీమాచారిగారు అధ్యక్షులుగాను, శ్రీ జి. నాగేశ్వరరావుగారు కార్యదర్శిగాను, శ్రీ ఎస్. వీరయ్యగారు కోశాధిపతిగాను ఎన్నికైనారు. కార్య వర్గానికి 11 మంది ఎన్నికైనారు.

మఖ్తల్ తాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం

మరికల్, ఫిబ్రవరి 24

మఖ్తల్ పంచాయతీ అధ్యక్షుల సంఘ ఎన్నికలు ఫిబ్రవరి 23 వ తేదీన జరిగాయి. జిల్లా పంచాయతీ సంఘ అధ్యక్షులు శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీ గోవిందాచారిగారు అధ్యక్షులుగాను, శ్రీ భీంరెడ్డి కార్యదర్శిగాను ఎన్నికైనారు. 5 గురు సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పరచడమైనది.

ఎన్నికలకు పూర్వం సభవారు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి మౌలానా అజాద్ మరణానికి, ఆంధ్ర మహా నాయకులు శ్రీ బులుసు సాంబమూర్తిగారి మరణానికి సంతాపం వెలిబుచ్చారు.

రామాపురం గ్రామములో పొదుపు ఉద్యమ దినం

వికారాబాద్, ఫిబ్రవరి 27

రామాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అధ్వర్యాన ఈ నెల 22వ తేదీన చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ దినం జరుపబడెను. ఉదయము ఉపాధ్యాయులు, బాలురు కలిసి చిన్న మొత్తముల పొదుపు ఉద్యమములో పాల్గొని "మీ భవిష్యత్తు నేకాక దేశ భవిష్యత్తును కూడ కాపాడండి" అను నినాదములు చేస్తూ, పొదుపు గీతములు పాడుచు ఊరేగింపు తీసిరి. తదుపరి హనుమాన్ దేవాలయ ఆవరణలో గ్రామప్రజల సమావేశము జరిగెను. శ్రీ లగిశెట్టి రంగయ్యగుప్తగారు అధ్యక్షత వహించిరి. శ్రీ బి. నర్సింలు ఉపన్యసించారు.

వార ఫలాలు

2-3-58 నుంచి 8-3-58 వరకు

టి. యస్. పి. శాస్త్రి

గ్రహస్థితి:— రవి బుధులు, కుంభం, కుజశనులు, ధనుస్సు గురు, రాహువులు, మకరం, కేతువు, మేషం, శుక్రుడు, మకరం.

మేషం

(అశ్వ: భరణి, కృత్తిక 1)

మీకు గత వారం కంటే ఈ వారం అనుకూలంగా ఉంటుంది. కేవలం దైవాధీనం మీద ఆధారపడకుండా మీ పనులు సక్రమంగా నెరవేర్చే ప్రయత్నం చేయండి మీరు ప్రతికూలమైన దనుకున్న పని మీకు అనుకూలమౌతుంది. మీ బంధువర్గంలో ఒకరు మీకు సహాయపడతారు సంఘ వ్యవహారాలు జయప్రదంగా నెరవేరుతాయి. ధనలాభం ఉంటుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది. బంధువుల శుభకార్యాలలో పాల్గొంటారు. కుటుంబ వ్యవహారాలు చక్కబడతాయి. వృత్తి వ్యాపారాలలో అనుకూలమైనమార్పులు వచ్చును. ఉద్యోగ ప్రయత్నాలు సానుకూలమగును. 2 నుంచి 6 మనోవైకల్యం, ధన వ్యయం, బంధువిరోధం, కార్యాలస్యం, అసంతృప్తి. 7, 8 ధనలాభం, సంతోషం. వినోద విలాసాలు.

వృషభం

(కృత్తిక 2,3,4; రోహిణి; మృగశిర 1, 2)

ఈ వారం మీ పనులు నెరవేరుతున్నా అశాంతి మాత్రం తప్పదు మీరు అందరితోను మంచిగా ప్రవర్తించినా వివాదాలు, నిందలు మీద పడతాయి. డబ్బు రాబడికి లోటుండదు. కాని దండుగ ఖర్చులు చేయ వలసి వస్తుంది. మీతో నమ్మకంగా కనపడే మనుష్యులు మోసపు వ్యవహారాలలోకి దింపడానికి ప్రయత్నాలు చేస్తారు. గౌరవ మర్యాదలకు లోటుండదు. కోర్టు కచ్చేరి వ్యవహారాల అవసరాలు కల్గును. స్థిరాస్తిని అభివృద్ధి చేయ గల్గుతారు. వృత్తి వ్యాపారాలలో కొన్ని చికాకులు కల్గును. ఉద్యోగంలోలోటుండదు. 2,3,4 ధన లాభం, పెద్దల దర్శనం, సినీమాలు, కార్య జయం, వస్తులాభం. 5 నుంచి 8 కలహాలు, ఆటంకాలు, అధికార్ల నిష్ఠుర్యాలు.

మిధునం

(మృగశిర 3, 4; ఆరుద్ర; పునర్వసు 1, 2, 3)

మీకు కొన్ని విషయాలలో లోగడ పడుతూ ఉన్న అనుమానాలు తీరిపోవును. మీరు అందోళన పడడంకాకుండా కొంతవరకు ఆరోగ్యాన్ని చేడగొట్టుకుంటారు. బంధు వర్గపు శుభ కార్య వ్యవహారాలలో మీ జోక్యం అవసరముంటుంది. సంఘ వ్యవహారాలలో పెద్దలతో అభిప్రాయభేదాలురావచ్చు. కుటుంబ విషయాలలో జాగ్రత్తగా తప్పించుకు తిరగడం వల్ల చికాకులు తప్పిపోతాయి. విద్యా శాఖలకు సంబంధించిన వారికి శ్రమ ఎక్కువ. మీకు రావసిన డబ్బు అందుతుంది వృత్తి వ్యాపారాలలో తృప్తి ఉండదు ఉద్యోగంలో అధికార్ల వల్ల మాట పడవలసి ఉంటుంది. 2,3,4 త్రిప్పట, ధన వ్యయం, సందేహాలు. 5, 6 కార్య జయం, ధన లాభం. 7, 8 బద్ధకం కలహ సూచనలు.

కర్కాటకం

(పునర్వసు 4; పుష్యమి; ఆశ్లేష)

మీరు కొంతకాలంగా నిస్పృహచెందిన పనులు బహు విచిత్రంగా జరుగుతవి. ఈ వారంలో జరిగే సంఘటనలు మీకు ఆశ్చర్యం కలిగించును. మీకు గౌరవం, పలుకుబడి పెరుగుతుంది. పెద్దల సహాయంకూడా లభిస్తుంది స్థిరాస్తిని అభివృద్ధి చేయగలుగుతారు. ఆదాయం పెరుగుతుంది. ఋణబాధలు పూర్తిగా వదలకపోయినా చిక్కులు రావు. మీ పిల్లల శుభకార్యాలకు అనుకూల సందేశాలు వస్తవి. కుటుంబ బాధ్యతలు పెరుగుతవి. చదువును గురించి శ్రద్ధ ఎక్కువౌతుంది. వృత్తివ్యాపారాలు క్రమంగా ఉండును. ఉద్యోగంలో వృద్ధి ఎక్కువగా ఉంటుంది. 2, 3, 4 మిత్రసంతోషం, ధనలాభం, ప్రయాణాలు, వినోదాలు. 5, 6 అనుమానాలు, ఖర్చులు, బద్ధకం, 7, 8 స్త్రీ సహవాసం, సంతోషం, విభవాప్తి కార్యజయం.

సింహం

(మఘ; పుబ్బ; ఉత్తర 1)

ఈ వారం మీరు ఎదుర్కొనవలసిన సమస్యలు పెరిగిపోతాయి కష్టపడి ఒకటి రెండుకు నేసరికి ఇంకొకటి సిద్ధంగా ఉంటుంది ఇటువంటి సమయంలో నమ్మకస్తుల సహాయం చాలావరకు అవసరం ఇతరుల బాధ్యతలు [illegible] సాధ్యమైనంతవరకు పైకి తెచ్చుకోకుండా తప్పించుకోవడం చాలా అవసరం. డబ్బు చేతికి వచ్చినగూడా స్థిరం ఉండదు. కుటుంబ లో అవసరమైన చికాకులు తెలరేగే సూచనలున్నవి పిల్లలవిద్య, శుభకార్యాలుమీకుసమస్యలుగా పరిణమించును. మీకు తెలియకుండా అందోళన కలుగుతూఉంటుంది. వృత్తివ్యాపారాలలో స్థిమితముండదు. ఉద్యోగంలో శ్రమ ఎక్కువ. 2, 3, 4 ఆశాభంగం, త్రిప్పట, ప్రయోజనం మాలిన ఆలోచనలు, డబ్బు ఖర్చు 5, 6 ధనలాభం, పెద్దల సహాయం, సన్మానం. 7, 8 అనారోగ్యం, విరోధాలు, బద్ధకం.

కన్య

(ఉత్తర 2, 3, 4; హస్త; చిత్త 1, 2)

మీరు ఈ వారంలో అప్రయత్నంవల్ల ఉపకారం పొందుతారు. దాని [illegible] కొంత శ్రమ, త్రిప్పట కలుగుతుంది. దైవబలంతో మీకు వచ్చే అడ్డంకులను తోసివుచ్చి జయం పొందుతారు. అన్ని ఉండీకూడా సుఖంగా ఉన్నట్లు కనపడదు. గవర్నమెంటు, కోర్టు కచ్చేరి పనులు నిర్విఘ్నంగా నెరవేర్చుకుంటారు. కొన్ని సందర్భాలలో కుటుంబంలో స్వల్ప అలజడి చలరేగి చల్లారుతుంది. ఆదాయం తృప్తిగా ఉంటుంది విద్యార్థులకు శ్రమ ఎక్కువ. వాహనములు, గృహములు వీటివల్ల కొంత చికాకు రావచ్చు. వృత్తివ్యాపారాలలో ఉపద్రవాలు కనపడి తొలగిపోతాయి. ఉద్యోగంలో శాంతి ఉండదు. 2, 3, 4 వినోదాలు, ధనలాభం, ఉల్లాసం, 5, 6 వృథా ఆలోచనలు, ధనహాని, మనోభీతి. 7, 8 వస్తువాహనాలు, పెద్దల సహాయం, గౌరవం.

తుల

(చిత్త 3,4; స్వాతి; విశాఖ 1, 2, 3)

ఈ వారం ప్రారంభంలో కొంత అశాంతి కలుగుతుంది. డబ్బుకూడా ఎక్కువగా ఖర్చు కౌతుంది. మీరు గొప్ప హోదాగల గౌరవ స్థానం అలంకరిస్తారు. వారాంతమందు అన్ని విధాలు సంతృప్తి, శాంతి కల్గుతుంది. గొప్ప అధికార్లవంటివారి సహాయం లభిస్తుంది. మనోధైర్యం ఎక్కువౌతుంది. మిమ్మల్ని చూచి ఓర్వలేనివారు కొందరు మీమీద అభాండాలు వేస్తామనిచూస్తారు. ప్రయాణాలు, త్రిప్పట ఎక్కువ. డబ్బు చేతికి వస్తుంది. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయి. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో సంతుష్టి ఉండదు. 2 నుంచి 6 ప్రయాణాలు, వినోద విలాసాలు, గౌరవం, శుభ కార్యాలనుకూలత. 7, 8 డబ్బు రాబడి, అనారోగ్యం, పనియందు విరక్తి.

వృశ్చికం

(విశాఖ 4; అనూరాధ; జ్యేష్ఠ)

మీరు అనవసరమైన బాధ్యతలు నెత్తిని పెట్టుకొని శ్రమపడడం కాకుండా డబ్బు కూడా ఖర్చుచేస్తారు. చేతిలో ఉన్న డబ్బు చాలక ఋణం చేయవలసి వస్తుంది. మీరుచేసేపనులలో అనుమానాలు, చివరికి విరక్తి కల్గుతుంది. ఇన్ని చికాకులలోను మీకు ధైర్యం కలుగజేసే వ్యక్తి మీ వెంట ఉంటాడు. ఇతరులతో వ్యవహరించే టప్పుడు పట్టుదల మానుకోవాలి. స్థిరాస్తికి సంబంధించి కొన్ని వివాదాలు రావచ్చు బంధువులవద్ద నుంచి అశాంతి కల్గించే వార్త వింటారు వృత్తివ్యాపారాలు శ్రమతో నడుపుతారు. వృత్తిలో అనుమానాలు కల్గును. 2, 3, 4 అనారోగ్యం, వాదాలు, ఇబ్బందులు. దండుగ ప్రయాణాలు [illegible] నుంచి 8 డబ్బు రాబడి, సంతోషం.

ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1)

మీకు ఈ వారం ప్రోత్సాహంగా

(మిగతా 4వ పేజీలో)

అల్ఫా హోటల్
రెస్టారెంట్ & బేకరీ

రైల్వేస్టేషన్ ఎదురుగా, సికింద్రాబాద్

నోటీసు

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేను హుజూరునగరు తాలూకా వెల్లటూరు గ్రామ కాపురస్తుడైన నందేల కృష్ణారెడ్డి కు మారుడగు సుబ్బారెడ్డిభార్యను. నాకు, నాభర్తకు 1 వెంకటరెడ్డి, 2 రామరెడ్డి 3 అప్పిరెడ్డి అను సంతానమున్నారు. అందరం సమిష్టి కుటుంబము. కొంత కాలం నుండి నా భర్త పనిపరు సుబ్బారెడ్డి తాగుబోతు వ్యభిచారం వగైరా దురభ్యాసములకు లోనై అవసరముగా అప్పులు చేస్తూ ఆస్తినిఅన్యాక్రాంతము చేయప్రయత్నిస్తున్నాడు. యీ అన్యాక్రాంతము చేయుటకు గాని, రుణము తెచ్చుటకుగాని యేవిధమైన అవసరం లేదు. కాబట్టి అతను చేసే అప్పులకు కుటుంబము కాని, కుటుంబస్తులుకాని బాధ్యులు కారు. అతను తలపెట్టే అన్యాక్రాంతములు గూడా చెల్లనేరవు.

ఇట్లు
నందేల మహాలక్ష్మమ్మ
వెల్లటూరు గ్రామం,
హుజూరునగరు తాలూకా
తి 25-2-58

పారిపోయిన పిల్లవాడు
కె నరసింహారావు, S/o కె. వరదరాజులు. పిల్లవాని వయస్సు 10 సం॥. రంగు నలుపు. ఆరవ తరగతి. చుడిబజారు మిడిల్ స్కూల్‌లో చదువుచుండెడివాడు. నేటికి 20 దినముల నుండి ఇంటికి రాకుండ ఎచ్చటికో పారిపోయినాడు ఎవరికైన తెలసిన ఈదిగువ అడ్రసుకి తెలుపవలయును.
కె. వి. రాజులు
ఫ్లాన్ ఫ్యాక్టరీ, లింగంపల్లి,
హైదరాబాద్

5 వ సంయుక్త వారం!

నర్గిస్, ఓలగ్, పద్మిని, బలరాజ్ సాహనీ డేవిడ్, [illegible], మన్ మోహన్ కృష్ణ
దీపక్ హైదరాబాద్
- సెవన్త్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్
(Clima)

(Jausheed)

జంటనగరాల పింఛను దార్ల కోర్కెలు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26

జంటనగరాల పింఛనుదారులు గత ఆదివారంనాడు నాళం హనుమయ్య గారి ధర్మశాలలో సమావేశమైనప్పుడు పని చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం వారు, ఇతర యజమానులు కార్మికులకు సహాయం చేసి ఉండడంవల్ల తమకు గూడా అట్టి సహాయం చేయాలనితీర్మానాన్ని ఆమోదించారు.

హైదరాబాద్ సివిల్ ఉద్యోగుల కేంద్ర సంఘాన్ని సమీకరించి వి. నారాయణ సింగ్ అధ్యక్షత్వం వహించారు.

కరువుభత్యమూ, కనీస పింఛనూ, కమ్యూనిటీ సర్వీస్ పునరుద్ధరణ అనే మూడు అంశాలపై పింఛనుదార్లు చిరకాలంగా చేస్తున్న విజ్ఞప్తులను అంగీకరించాలని తీర్మానంలో సభవారు ప్రభుత్వాన్ని కోరారు.

వయోవృద్ధుల పింఛను పథకాన్ని మన దేశంలో గూడా అమలు చేయడం అవసరమని సభవారు మరొక తీర్మానంలో చెప్పుతూ, సాంఘిక సంక్షేమానికి కేటాయించిన ద్రవ్యంలోని కొన్ని మొత్తాలను పింఛనుదార్లకు ఇవ్వడం ఈ వయోవృద్ధుల పింఛను పథకాన్ని ప్రవేశపెట్టడానికి సులభమైన మార్గంగా ఉంటుందని అంటున్నారు.

హరిజనుల పిల్లల చదువుకు, వెనుకబడిన తరగతులవారి పిల్లల చదువుకు ఇచ్చిన సౌకర్యాలనే పింఛనుదార్ల పిల్లలకు గూడా ఇవ్వాలని మరొక తీర్మానం కోరుతున్నది. పింఛనుదార్లపరిస్థితులను చక్కదిద్దేటానికి కొనసాగుతున్నట్టు కనిపిస్తున్నది.

1957 నవంబరు 21వ తేదీన మౌలానా ఆజాద్ తన చిర మిత్రులైన హైదరాబాదు నివాసి డా॥ మౌలానా అష్రాఫ్‌కు ఒక లేఖ వ్రాస్తూ ఇలా అన్నారు: "నేను కారాగారంలో ఉన్నప్పుడూ, చెలుపల ఉన్నప్పుడూ కూడా ఒక్క మీ ఉత్తరాలే నా జన్మదినాన్ని గూర్చి జ్ఞాపకం చేశాయి. నా ప్రతి జన్మదినోత్సవ సందర్భానా మీరు విచిత్రమైన ఫక్కీలో, ఆశ్చర్యం కలిగించే విధంగా పన్ను ఆదిసందిరారు: వయసు చెల్లిన వారికి మృత్యుదేవత చేరువలోనే ఉంటుంది. నా మరణానంతర జీవితం ప్రశాంతమైనదిగా ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించండి' అని వ్రాశారు.

డా॥ మౌలానా అష్రాఫ్ మౌలానా ఆజాద్‌కు జోహారులు అర్పిస్తూ ఇలా అన్నారు: "విచిత్ర మేమిటంటే మౌలానా ఆజాద్ ఎవ్వరి శిష్యుడూ కాదు. ప్రతి విజ్ఞానీ ఆయనను తన గురువుగా అంగీకరించాడు. భారత రిపబ్లిక్ పేరు ప్రతిష్ఠలకు మౌలానా ఆజాద్ మూలకారణం. ఆయన జీవితమంతా ఒక జ్యోతి వలె ప్రకాశించింది. ఇప్పుడు ఆ జ్యోతి ఆరిపోయింది. మౌలానా ఆజాద్ మరణం ప్రజా స్వామ్య విధానంపై అదారాభిమానాలు గల ప్రతి వాడికీ పిడుగు పాటైంది. ప్రధాని నెహ్రూకు కలిగిన నష్టం ఇంతింతని చెప్ప వీలులేదు. అందరికంటె గూడా ప్రధాని మన సానుభూతికి ఎక్కువ అర్హుడు. భగవంతుని దయవల్ల ఆయన ఈ కష్టాన్ని ఓర్పుతో భరిస్తారని అనుకొన్నాను' అని మౌలానా అష్రాఫ్ అన్నారు.

వరంగల్ బాలభట సంఘం సంతాపం

వరంగల్, ఫిబ్రవరి 22

రైల్వేగేట్ బాలభట సంఘం సర్వసభ్య సమావేశం సాయంత్రం 6 గంటలకు శ్రీ ఎస్. వేదాలగారి అధ్యక్షతన సమావేశమై మౌలానా ఆజాద్ మరణానికి తమ సంతాపం వెలిబుచ్చారు. శ్రీయుతులు గాజుల జనార్దన్, కే. వీరహరి, పి. సదానందుడు, జి. పి. విఠల్, ఎస్. కే. మహమ్మద్ దర్జీ, బి. శ్రీనివాస్, ఎస్. వెంకటేశ్వరు, డా॥ కే. నరసయ్యగారలు ఉపన్యసించారు. బ్రిటిష్ హయాములో స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా ఆజాద్ చూపించిన ధైర్య సాహసాలను ఉపన్యాసకులు కొనియాడారు. కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవను ప్రస్తావించారు. "భాషాప్రాతిపదికపై రాష్ట్రాల సమస్య వచ్చినప్పుడు తెలంగాణా, తదితర రాష్ట్రాల విషయంలో వారు చూపిన మేధాశక్తి మనం గర్వించదగ్గ ముఖ్యంగా తెలంగాణా ప్రజలభవిష్యత్తు శ్రేయస్సుకు వారు తోడ్పడిరి" మౌలానా ఆజాద్ ఉర్దూ, పార్సీ, అరబ్బీ భాషలలో గొప్ప పండితుడ ఉపన్యాసకులు చెప్పుతూ, ఇట్టి మహనీయుడు మనలను వదిలిపోవడం మన దురదృష్టమని విచారం వెలిబుచ్చారు. ఒక గొప్ప రత్నమును మనం కోల్పోయామని అన్నారు.

మౌలానా ఆజాద్ ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చుగాకయని వారు మనఃపూర్వకంగా రెండునిమిషాల మౌన ప్రార్థనలు చేశారు.

వరంగల్ పాత్రికేయుల సంతాపం

వరంగల్, ఫిబ్రవరి 22

భారత ప్రభుత్వ విద్యాశాఖమంత్రి మరణానికి సంతాపం వెలిబుచ్చడానికిగాను వరంగల్ వాక్ మర్చెంట్సుఅసోసియేషన్ యాజమాన్యాన సభ జరిగింది. శ్రీయుతులు గాజుల జనార్దన్, ఎస్. వెంకటేశ్వర్లు, బి. శ్రీనివాస్, పి. రామస్వామి, శ్రీబాగుల తీరాల గారలు మౌలానాఆజాద్ జీవిత చరిత్రను వివరించారు.

"మౌలానాఆజాద్ భారతస్వాతంత్ర్య పోరాటంలో నిరుపమానమైన ధైర్య సాహసాలు ప్రదర్శించారు.

"వారి ఉపన్యాసాలు భారత ప్రజలను మేల్కొల్పిన వనడంలో సందేహం లేదు. శ్రీ వారికి మతవిద్వేషం లేదు. వేను శాంతియుతమని గర్విస్తూ భారత దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిరి. ప్రత్యేకంగా కేంద్ర విద్యామంత్రిగా ఉండి విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పడిరారు. మౌలానాఆజాద్ విశాల హృదయులు అఖండ దేశభక్తి, దైవభక్తి కలవారు. మహాపండితులు కూడాను. శ్రీవారు కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండి కాంగ్రెస్‌కు అమోఘమైన సేవ చేసి, సంస్థను పటిష్ఠం చేశారు. ఇలాంటి మహావ్యక్తి మనలను విడనాడి పోవడం మనకు శాపం, మనదేశానికిగూడా తీరనికొరత మనము ఒక భారత రత్నము నష్టపోగొట్టుకొన్నాము" అని సభ వారు ఆయన మరణానికి విచారం వెలిబుచ్చారు.

మౌలానా ఆజాద్ ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని వారు హృదయపూర్వకంగా రెండు నిమిషాలు మౌన ప్రార్థనలు చేశారు.

వరంగల్ జోగిపేట పౌరుల సంతాపం

జోగిపేట, ఫిబ్రవరి 28

మౌలానా అబుల్‌కలాంఆజాద్ మరణం అనే ఘోరవార్త ఆంధ్రజనత రేడియో ద్వారా జోగిపేట ప్రజలకు తెలియగానే అతిదిగ్భ్రాంతులయ్యారు. వ్యాపారులు తమ తమ వ్యవహారములు ఆపుకున్నారు. కమీషన్ దుకాణాలు, సిగరెట్ దుకాణాలు, ఆకులదుకాణాలు, సినిమా థియేటర్లు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయబడినవి.

ప్రశాంత మరణా 'సంతర జీవితం'

మూడు మాసాల క్రిందటనే ఆజాద్ సగటుమౌలానాపై వ్రాసిన లేఖ

హైదరాబాదు, ఫిబ్రవరి 25

తన మరణం అనివ్వమైంది మూడు మాసాల క్రిందటనే భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ తెలుసుకొన్నట్టు కనిపిస్తున్నది.

1957 నవంబరు 21వ తేదీన మౌలానా ఆజాద్ తన చిర మిత్రులైన హైదరాబాదు నివాసి డా॥ మౌలానా అష్రాఫ్‌కు ఒక లేఖ వ్రాస్తూ ఇలా అన్నారు: "నేను కారాగారంలో ఉన్నప్పుడూ, చెలుపల ఉన్నప్పుడూ కూడా ఒక్క మీ ఉత్తరాలే నా జన్మదినాన్ని గూర్చి జ్ఞాపకం చేశాయి. నా ప్రతి జన్మదినోత్సవ సందర్భానా మీరు విచిత్రమైన ఫక్కీలో, ఆశ్చర్యం కలిగించే విధంగా పన్ను ఆదిసందిరారు: వయసు చెల్లిన వారికి మృత్యుదేవత చేరువలోనే ఉంటుంది. నా మరణానంతర జీవితం ప్రశాంతమైనదిగా ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించండి' అని వ్రాశారు.

డా॥ మౌలానా అష్రాఫ్ మౌలానా ఆజాద్‌కు జోహారులు అర్పిస్తూ ఇలా అన్నారు: "విచిత్ర మేమిటంటే మౌలానా ఆజాద్ ఎవ్వరి శిష్యుడూ కాదు. ప్రతి విజ్ఞానీ ఆయనను తన గురువుగా అంగీకరించాడు. భారత రిపబ్లిక్ పేరు ప్రతిష్ఠలకు మౌలానా ఆజాద్ మూలకారణం. ఆయన జీవితమంతా ఒక జ్యోతి వలె ప్రకాశించింది. ఇప్పుడు ఆ జ్యోతి ఆరిపోయింది. మౌలానా ఆజాద్ మరణం ప్రజా స్వామ్య విధానంపై అదారాభిమానాలు గల ప్రతి వాడికీ పిడుగు పాటైంది. ప్రధాని నెహ్రూకు కలిగిన నష్టం ఇంతింతని చెప్ప వీలులేదు. అందరికంటె గూడా ప్రధాని మన సానుభూతికి ఎక్కువ అర్హుడు. భగవంతుని దయవల్ల ఆయన ఈ కష్టాన్ని ఓర్పుతో భరిస్తారని అనుకొన్నాను' అని మౌలానా అష్రాఫ్ అన్నారు.

కరీంనగరంలో మౌన ప్రార్థనలు

కరీంనగర్, ఫిబ్రవరి 26

24-2-58 నాడు సాయంత్రం 6 గంటలకు కరీంనగరం అంతర్గ్రంథాలయంలో కరీంనగరం పౌరుల సభ స్థానీయ ప్రముఖులూ అబుల్ కలాం ఆజాద్ గారి ప్రస్థానకర సమావేశము జరుగుతుంది. ఈ సమావేశమునకు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బాబుబీరోద్దీన్ అహమద్ గారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు వెంకట్ రామారావు, కవి. నరసింగరావు, అబ్దుల్ వాహిద్ వకీల్ (అమీయత్ ఉల్ ఉలేమా నాయకులు), కె. తుక్కారావు వకీల్, యల్, ముత్తయ్యగారలు ఉపన్యసిస్తూ, కీర్తిశేషులైన ఆజాద్ గారి జీవితసంగ్రహమును, ఆయన గొప్ప తనమును, ఒక స్వాతంత్ర్య సమర యోధుడుగా, రాజకీయ వేత్తగా, జాతీయ నాయకుడుగా, కేంద్ర పర్యటక అధినేతలలో ఒకరుగా, మహమ్మదీయ మతవేత్తగా, రచయితగా, పత్రికాధిపతిగా, సాహిత్యకుడుగా భారత దేశానికై ఆయన చేసిన సేవను వివరించిరి.

తదనంతరం ఆయనకు శ్రద్ధాంజలి సమర్పిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానమును జిల్లా భూదాన కార్యకర్త శ్రీ వి. వెంకటరామారావుగారు చదివి వినిపించిన తర్వాత వారి ఆత్మకు శాంతి లభించవలెనని కోరుతూ సభికులందరు సంతాప సూచకముగా రెండు నిమిషములు మౌనము వహించిరి.

వరంగల్ రైల్వేగేటు వార్డు కాంగ్రెస్ కమిటీ సంతాపం

వరంగల్, ఫిబ్రవరి 22

భారత ప్రభుత్వ విద్యాశాఖమంత్రి మౌలానా ఆజాద్ మరణానికి సంతాపం వెలిబుచ్చడానికిగాను రైల్వేగేటు వార్డుకాంగ్రెస్ కమిటీ యాజమాన్యాన సభ జరిగింది. శ్రీయుతులు గాజుల జనార్దన్, ఎస్. వెంకటేశ్వర్లు, బి. శ్రీనివాస్, పి. రామస్వామి, శ్రీబాగుల తీరాల గారలు మౌలానాఆజాద్ జీవిత చరిత్రను వివరించారు.

"మౌలానాఆజాద్ భారతస్వాతంత్ర్య పోరాటంలో నిరుపమానమైన ధైర్య సాహసాలు ప్రదర్శించారు.

"వారి ఉపన్యాసాలు భారత ప్రజలను మేల్కొల్పిన వనడంలో సందేహం లేదు. శ్రీ వారికి మతవిద్వేషం లేదు. వేను శాంతియుతమని గర్విస్తూ భారత దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిరి. ప్రత్యేకంగా కేంద్ర విద్యామంత్రిగా ఉండి విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పడిరారు. మౌలానాఆజాద్ విశాల హృదయులు అఖండ దేశభక్తి, దైవభక్తి కలవారు. మహాపండితులు కూడాను. శ్రీవారు కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండి కాంగ్రెస్‌కు అమోఘమైన సేవ చేసి, సంస్థను పటిష్ఠం చేశారు. ఇలాంటి మహావ్యక్తి మనలను విడనాడి పోవడం మనకు శాపం, మనదేశానికిగూడా తీరనికొరత మనము ఒక భారత రత్నము నష్టపోగొట్టుకొన్నాము" అని సభ వారు ఆయన మరణానికి విచారం వెలిబుచ్చారు.

మౌలానా ఆజాద్ ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని వారు హృదయపూర్వకంగా రెండు నిమిషాలు మౌన ప్రార్థనలు చేశారు.

భువ్వంమెంటులో హర్తాల్

భువ్వంమెట్టు, ఫిబ్రవరి 21

భారత ప్రభుత్వ విద్యాశాఖామాత్యులు శ్రీ అబుల్ కలాం ఆజాద్ గారి ఆకస్మిక మరణానికి గాఢసంతాపసూచకముగా ఈ నెల 22వ తేదీన స్థానిక గ్రెయిన్ మార్కెటు దుకాణములు, మిల్లులు మొదలగు వర్తక వాణిజ్యసంస్థలన్నియు మూసియుంచబడినవి. ఆ సాయంత్రం కాంగ్రెస్ ఆధ్వర్యాన వర్తక సంఘ భవనములోను, నిజాంపేటలో ఏర్పాటు చేయబడిన సంతాప సభలలో పట్టణ వర్తకులు పాల్గొని ఆజాద్ మరణం పట్ల తమ సంతాపమును వెలిబుచ్చిరి.

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26

మునిసిపల్ కమిటీ వైస్ ఛైయిర్మన్ శ్రీ చంద్రయ్యగారి అధ్యక్షతన సమావేశమై మౌలానా ఆజాద్ మరణానికి సంతాపం వెలిబుచ్చారు.

కానుకల పన్నురేట్ల వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 1

నిన్నటివరకు ప్రభావితమైన "కానుకల" పన్నురేట్ల వివరాలు ఫైనాన్స్ బిల్లులో ఇవ్వబడినవి.

వివరాలు క్రింద ఇవ్వబడినవి:

విలువ (రూపాయలలో)	రేటు శాతం
50 వేల వరకు	4
50 వేలకంటే లక్షవరకు	6
లక్షనుంచి 1,50,000 వరకు	8
1,50,000 నుంచి 2 లక్షలవరకు	10
2 లక్షలనుంచి 3 లక్షలవరకు	12
3 లక్షలనుంచి 5 లక్షలవరకు	15
5 లక్షలనుంచి 10 లక్షలవరకు	20
10 లక్షలనుంచి 20 లక్షలవరకు	25
20 లక్షలనుంచి 30 లక్షలవరకు	30
30 లక్షలనుంచి 50 లక్షలవరకు	35
50 లక్షలకు మించితే	40

ఆదాయపు పన్ను అధికారులే కానుకల పన్నునుకూడా నిర్ణయిస్తారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో క్రిందటి సంవత్సరంలో ఇచ్చిన కానుకల వివరాలను ఇన్‌కమ్‌టాక్సు అధికారులకు అందజేయాలి.

ఈ పన్నుకు సంబంధించిన మరొక విశేషం ఏమిటంటే ముందుగా పన్ను చెల్లించినవారికి పన్నులో కొంతమొత్తం (రిబేటు) ఇస్తారు.

ఆకాశవాణి

సోమవారం, మార్చి 3, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోహెర్ట్జ్)

ఉ॥ 6-50 సుప్రభాత్; కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 భావూరావ్ జోషి 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్ణాటక సంగీత పాఠం 8-45 ఎల్. రాయన్న: క్లారినెట్; రాగ్: గుణకలి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ్ సంగీత్ 12-50 మరాటీలో వార్తలు 1-00 సితార్, వరోన్ 1-10 శాస్త్రీయ సంగీతం 1-50 తెలుగున వార్తలు 2-00 వయొలిన్ 2-10 ఉన్నత పాఠశాలలకు: రెవిల్ వర్త్: సీరియల్ నాటిక 2-40 పారంగి 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామసీమ; విశేషాలేమిటి? జానపద గేయం, భారత దేశములో సామాజిక ప్రజాశిక్షణ ప్రగతి (ప్రసంగము) దొంగలున్నారు జాగ్రత్త (రూపకము) ఉర్లగడ్డలపాగు (ప్రసంగము) ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ; అనంతరం; కథానిక 'విఠల్' 7-30 తెలివాడవగలమా: అతిథి దేవోభవ (ప్రసంగము) పి. వి. రామచంద్రమూర్తి 7-40 విరామ సంగీతము 7-45 ఎస్. సి. సత్యనారాయణ; వెంకటాచి-శాంభోజి (ఆది) మహావైద్యనాథ అయ్యర్ వర్ణం, మరివేరేగతి-ఆనందభైరవి (త్రిపుట) శ్యామశాస్త్రి; శ్రీ బాలమురళీకృష్ణ-బిలహరి (త్రిపుట) పిడికిలి, తిల్లాన మైన తిరుగ-ముఖారి (ఆది) త్యాగరాజు, స్వరమందరాంగు రి-పరజ్ (ఆది) జావళీ, తిల్లానా-కాపి (ఆది) 8-45 కీర్తనలు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సుగమ్ సంగీత 9-45 భావూరావ్ జోషి: హిందూస్థానీ సంగీతం 10-30 వాతావరణ సూచన సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోహెర్ట్జ్)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35, పాంచజన్యం 6-45 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 శాస్త్రీయ సంగీతం 7-45 సుగమ సంగీత 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-00 సుగమ్ సంగీత్ 1-40 శాస్త్రీయ సంగీత్, రామ్ నారాయణ్ సారంగి 1-45 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వీణ 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 వీణ. విద్యార్థులకు 2-50 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ; కార్యక్రమం 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామ స్థుల కార్యక్రమము 7-30 ఈ తెలివి తక్కువ గలమా: అతిథి దేవోభవ (ప్రసంగము) 7-40 విరామ సంగీత 7-45 చంద్రలు వెంకటరామయ్య: వీణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 సాంఘిక సంక్షేమ అభివృద్ధి 8-25 ఫిల్మ్ గీతాలు 8-45 భక్తకన్నప్ప: హరిదాసు కాలక్షేపం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నిజామాబాద్, ఫిబ్రవరి 26

మౌలానా ఆజాద్ మరణవార్త తెలియగానే నిజామాబాద్ పట్టణంలో సంపూర్ణమైన హర్తాల్ జరిగింది. గిరిజన కళాశాల అధ్యాపకులూ, విద్యార్థులూ సభ చేసి మౌలానా ఆజాద్ మరణానికి సంతాపం వెలిబుచ్చి తీర్మానం చేశారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

28-2-1958 శుక్రవారం

సన్నబియ్యం	54-0-0	73-0-0
దొడ్డు ,,	50-0-0	58-0-0
అక్కుల్లు కొ॥	51-0-0	53-0-0
19వ నెంబరు	52-8-0	57-0-0
24 నెంబరు బి॥	68-0-0	70-0-0
కుసుమబియ్యము	58-0-0	60-0-0
ఢిల్లీ జోగాలు పా॥	62-0-0	63-0-0
,, కొత్తది	57-0-0	57-8-0
తా. 12 బియ్యం	61-0-0	---
తొన్నలు-తెల్లని	85-0-0	88-0-0
,, చప్పి	81-0-0	84-0-0
,, పచ్చని	81-0-0	84-0-0
పసుపు పా॥	28-0-0	28-0-0
పసుపు కొ॥	48-0-0	---
కందులు	39-0-0	43-0-0
ఎర్రకందులు చి॥	85-0-0	88-8-0
పెసలు	44-0-0	52-0-0
మినుములు	49-0-0	50-0-0
శనగలు	86-0-0	96-8-0
ఉలవలు	28-0-0	---
తెల్లము	28-0-0	32-0-0
ఎస్. టి. కె. బి॥	65-0-0	66-0-0
మిర్చి	95-0-0	140-0-0
చింతపండు కొ॥	25-0-0	30-0-0
ఉల్లిగడ్డ	8-0-0	11-0-0
గోధుమలు	58-0-0	63-0-0
ఎర్రగోధుమలు	54-0-0	56-0-0
మక్కగోధుమలు	61-0-0	62-0-0
కుసుమలు	40-0-0	42-4-0
నువ్వులు	100-0-0	115-0-0
ఇలాతిపలుకు చి॥	56-0-0	56-4-0
ఇలాతిపలుకు పె॥	75-0-0	76-0-0
ఇసిదాలు	66-4-0	---
ప్రత్తిగింజలు	30-0-0	---
నూలె 12 సీర్లు	14-12-0	14-13-0
కందిపప్పు పె॥	66-0-0	68-0-0
కందిపప్పు చి॥	48-0-0	49-0-0
మినప పప్పు	68-0-0	---
పెసర పప్పు	68-0-0	72-0-0
పిరశనగ పప్పు	63-0-0	65-0-0
లంకపప్పు	49-0-0	---
ధనియాలు	85-12-0	---
యిలాతికాయ	60-0-0	62-0-0
యిల్లిగడ్డ	2-12-0	3-8-0
కుంకుడుకాయలు	77-0-0	86-0-0
యిల్లిగడ్డ	2-12-0	3-8-

సింధు నాగరికత కంటె ప్రాచీనమైన నాగరికత

కరాచీ, ఫిబ్రవరి 23

5 వేల సంవత్సరాల క్రిందటి సింధులోయ నాగరికతకంటె ప్రాచీనమైన నాగరిక అవశేషాలను పాకిస్థాన్ పురావస్తు శాఖ సూపరింటెండెంటు డా॥ ఎఫ్. ఏ ఖాన్ కనుగొన్నట్టు ఇక్కడి వార్తలు వచ్చింది. సర్జీమ హాబిబ్ మోరీ కరాచీ పూర్ పట్టణానికి 15 మైళ్ల దూరంలో కోట్‌డిజ్జీలో ఇవి కనిపించాయి. క్రీ॥ పూ॥ 2300 సంవత్సరాలనాడు నిర్మించ బడినవి. వారు కనుక్కొన్నవి ఇంకా పరిశీలించవలసి ఉన్నదనీ, ఇవి ఆధునిక పద్ధతిలో తవ్వకాలు జరిపి తెలియగలవనీ డా॥ ఖాన్ అన్నారు.

కోట్‌డిజ్జీలో ప్రత్యేకం పనులవల్ల హరప్పా మహాన్‌జోదారో నాగరికతా స్థాయిగల ఒక నూతన సాంస్కృతిక వైభవం కనిపించిందనీ, హరప్పమహాన్‌జోదారో సాంస్కృతిక, వైభవం ఎంత మనోరంజకమైనదో, ఎంత ఆశ్చర్యకరమైనదో మాత్రమంగా కనిపెట్టబడిన తన పూర్వసాంస్కృతిక వైభవంగూడా అంత మనోరంజకమైనదేనని డా॥ ఖాన్ అన్నారు. కోట్‌డిజ్జీలో కనిపించిన కుండలు చేసినవారు హరప్పాలో కనిపించిన కుండలుచేసినవారి పూర్వీకులే. ఈ మృణ్మయపాత్రల నిర్మాణ విధానమూ, రూపము వేరుగా నున్నప్పటికీ అరదంలోమాత్రం అవి హరప్పనుల మృణ్మయపాత్రలకు ఏమాత్రమూ తీసిపోవు, అని డా॥ ఖాన్ అన్నారు.

22వ సంయుక్త వారం!

— ఎ. వి. యు వారి —

భాభి

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30

AVM PRODUCTIONS

10 వ వారం: లక్ష్మి - నాంపల్లి
5-వ వారం: తిరందాజ్ - గుల్బర్గా
7-వ వారం: రాయల్ - జాల్నా
8-వ వారం: చంద్రకాంత్ - రాయచూర్

(Trupix) — కర్ణాటక రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

ఎంగల్ ఫిల్మ్స్ వారి

మ్యూజిరిమ్



నటీనటులు: రాగిణి, పద్మిని, కపూర్, శుభాశోలే, కమల్ కపూర్, మునవ్వర్, జానీవాకర్, గెస్ట్ ఆర్టిస్టులు; గీతాబాలి, పద్మిని

జమరుద్ హైదరాబాద్ — నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

అజంతా సికింద్రాబాద్ — నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

3-3-59 నుంచి 9-3-59 వరకు రెండు థియేటర్లలోను ప్రతిరోజు సాయంత్రం 3-30 గంటలకు మ్యాటినీలు గలవు

(Trupix) - మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్ -

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

మీరు మీ కుటుంబం సమేతంగా చూసి తీరవలసిన

ప్రబోధాత్మకమైన సాంఘిక చిత్రం.....

శ్రీరాజబాబు పేర్పడి పింకర్ యెనివారి

అన్నతమ్ముడు

చిత్రమాయా రిలీజ్

నటీనటులు: పద్మనాభం, రాజబాబు, జానకి, ముక్కామల, ఆర్. నాగేశ్వరరావు, రాజులోచన, గిరిజ, మాలతి, రేలంగి

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-00, 8-30

హర్షమండేయ ప్రేమ్ మోహన్

వరంగల్ నల్గొండ నిజామాబాద్

— చిత్రమాయా రిలీజ్ —

ఆఫీసర్లకూ, ఉద్యోగులకూ శుభవార్త!

వారి దగ్గర బంధువు ఒకాయన శుభవార్త ఒక నెల రోజుల నుంచి విన్పిస్తుంది. డాక్టర్ మానిక్‌లాల్ సలహాపై రాజవైద్య పండిట్ మనోహర్‌లాల్ మిశ్రా, శివలింగంజ్ ఆస్పత్రి, చౌక్ మైదాన్ వారు, హైదరాబాద్ వారిచే తయారింపచేసిన 6 రోజుల చికిత్సతో పూర్తిగా నయమయింది. ఖర్చు 4 రోజులకు రు. 10/- మెంటల్ అయిల్ ఖరీదు రు. 4/-

సయ్యద్ ఇస్మాయిల్, శిష్య
టికర్ తంతల్ గూడ రైలు

ప్రభుత్వం పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్

చిట్ టెండరు నోటీసు

టెండర్లను తీసుకొనుటకు గడువు తేదీ పొడిగింపు

మదిక నుంచి యెర్రపాలెం వరకు రోడ్డును నిర్మించడానికి టెండర్లను కోరుతూ 1-2-1958 వ తేదీ "ఆంధ్ర జనత"లో ప్రకటించిన ప్రకటనలో టెండర్లను తీసుకొనే ఆఖరు గడువు 26-3-1958 ను ఇప్పుడు 14-3-1958 వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు పొడిగించబడినది.

(సం) పి. చుంద్రరావు
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్

శ్రీ ఆనంద భవన్

సికింద్రాబాద్

వారి ఉత్తమ నిర్వహణ క్రింద త్వరలో ప్రారంభం

సుఖనివాస్

భోజన మరియు వసతి గృహము

తంతి: SUKHANIVAS ఫోన్: 6728

6738, శాస్త్రిపతి రోడ్, సికింద్రాబాద్

శ్రేష్ఠమైన భోజనము పరిశుభ్రము, విశాలమైన గదులు

టెండరు ప్రకటన

1958-59 సంవత్సరానికి స్టేషనరీ డైరెక్టరికి వచ్చిన స్టేషనరీ, కాగితాలు వగైరా బండిలన్నిటిని మోటారు రవాణాద్వారా గమ్యస్థానం చేర్చడానికి రెగ్యులర్ రవాణా కంట్రాక్టరుల నుంచి సీలు వేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. సికిందరాబాద్, హైదరాబాదు, కాచిగూడా, బేగంపేట రైలుస్టేషన్లలో వున్న వాటిని సికిందరాబాదు, బేగంపేటలోని పోలీసు లైన్లకి యెదురుగా వున్న స్టేషనరీ స్టోర్సులో అప్పగించాలి. సరుకును బస్సులోనికి యెక్కించడానికీ, మళ్ళీ దానినుంచి దింపడానికీ అయే ఖర్చులుకూడా యీ టెండరులో చేరివుండాలి

టెండరు ఫారము నమూనా చేసినవారికి వారి కార్యాలయంలో 10-3-58 మధ్యాహ్నం 3 గం॥ లోపుగ చేరాలి. టెండర్లు వగైరాకి సంబంధించిన పూర్తి వివరాలు సికిందరాబాదు బేగంపేటలోని స్టేషనరీ ఆఫీసునుంచి పొందవచ్చును.

(సం) టి. శేషాచారి,
స్టేషనరీ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-5

2 వ దిగ్విజయ వారం!



ప్రొఫెసర్ బిగన్ రాజుగారి

గ్రేట్ హెర్క్యులియన్ సర్కస్

(ఆసియాలోని పెద్ద సర్కసులలో ఒకటి)

వుల్లీబాలీ మైదానంలో హైదరాబాద్

నేడు 8 ఆటలు: 3-30, 6-30, 9-30

రేట్లు: 2-40, 1-80, 1-20, 0-60

(Sunshine) స్త్రీలకు ప్రత్యేకంగా వర్షా పర్యాట్లుకూడా గలవు.

విజయవంతమైన 6 వ సంయుక్త వారం!

అశేష ప్రజాదరణ పొందుతున్న పౌరాణిక చిత్రం.....

విజయనోవెల్ వారి

గంగా గౌరీ సంవాదం

నటీనటులు: జానకి, కృష్ణకుమారి, సీత, రమణారెడ్డి, నాగయ్య, సి. హెచ్. నారాయణరావు, రాగిణి, హేమలత

రాహత్ హైదరాబాద్ — చిత్ర సికింద్రాబాద్ — రామా వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30

(Cima) — పూర్ణా రిలీజ్ —

వారఫలాలు

(2వ పేజీ తరువాయి)

ఉంటుంది. మీ సమస్యలు మెల్లిగా పరిష్కారానికి వస్తాయి. నిరు నూతన వాతావరణంలోపడి పాత స్నేహితులను మరచిపోకూడదు డబ్బురాబడి వాగుంటుంది. పిల్లలకోసం ఖర్చులు ఎక్కువగను. వస్త్రాలు. వాహనాలు కొంటారు. కుటుంబంలో సంతోష కార్యాలు జరుగుతాయి. స్థిరాస్తి ప్రయత్నాలు అనుకూలించును భాత్రవర్గం వల్ల కొంత చికాకు కలుగవచ్చు. సాధు సజ్జన సహవాసం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలు శుభప్రదంగా జరిగిపోవును. ఉద్యోగంలో జాగ్రత్తలు పెరుగును. 2 నుంచి 6 గాయభీతి. తిప్పట, అశుభవార్త. డబ్బులర్చు 7, 8 గౌరవం, ధనలాభం కార్యజయం. సంఘ కార్యాలు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4; శ్రవణం; ధనిష్ట 1,2)

మీకు పైకి అంతా బాగానేవున్నట్లు కనపడుతుంది. ప్రణీపని అయిపోయిందనే నమ్మకం కల్గుతుంది. నివారకు ఆశాభంగంగా కనపడుతుంది. మీరు స్వలాభాన్ని అపేక్షించకుండా మీశక్తిని ఇతరులకోసం వినియోగ పరుస్తారు డబ్బులర్చు ఎక్కువగా ఉంటుంది. స్థిరాస్తివల్ల ఖర్చులుపెయవలసి వస్తుంది వీలైనంతవరకు కోర్టు వ్యవహారాలకు దూరంగా అంటీ అంటనట్లు నటించడం మంచిది. కుటుంబచికాకులు పెరిగిపోతాయి. బంధువుల అనారోగ్యవార్త వింటారు. ఆగ్రహం కల్గుతూఉంటుంది. వృత్తి వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి. ఉద్యోగంలో మార్పు లుండవు. 2, 3, 4 వాహనసుఖం, సంఘ మర్యాద, ధనలాభం, మృష్టాన్నభోజనం 5 నుంచి 8 అధికారభయం, నిందలు, అశాలభోజనం, విరోధాలు.

కుంభం

(ధనిష్ట 3, 4; శతభిషం; పూర్వాభాద్ర 1, 2, 3)

ఈవారం పోత్సాహంగా గడిచిపోతుంది. కొన్నిపందరాలలో పట్టుదలతో పనిచేసి అధికార్లతో నిష్ఠూర్యాలు పొందుతారు. గతకొద్దివారాల కంటే ఈవారం ఆదాయం పెరుగుతుంది. భార్యావర్గపు బాధులలో జాగ్రత్తగా మెలగాలి. గొప్పవారివద్ద సహాస్యంగా సహాయం పొందుతారు. శ్రమ ఎక్కువగా ఉన్నా ఫలితంకూడా అందుకుతగినట్లు ఉంటుంది. నూతన వస్తువాహనాలు కొంటారు. స్థిరాస్తి అభివృద్ధిచేస్తారు. గౌరవ మర్యాదలకు లోటుండదు వృత్తి వ్యాపారాలు పెరుగుతూ ధనలాభంగా ఉండును ఉద్యోగంలో ధనలాభం కల్గుతుంది. 2 నుంచి 6 ధనలాభం, సంతోషం, సంఘకార్యాలు, శుభవార్త గౌరవం, 7, 8 కుటుంబ ఆనారోగ్యం మనోభీతి, తిప్పట.

మీనం

(పూర్వాభాద్ర 4; ఉత్తరాభాద్ర; రేవతి)

మీకు ప్రారంభంలో చిక్కుగా కనపడిన సమస్యలు అనుకూలంగా విడిపోయి మీరు కోరినట్లు నిరాశచెందిన పని విచిత్రంగా చేతికివస్తుంది. అసూయాపరులు, శత్రువులు మిమ్మల్ని వెన్నంటిఉంటారు. అయితే మీకు బలములు వారికి దక్కుతగలుతుంది. అధికార్ల వల్ల ఉపకారం పొందుతారు. మనోచాంచల్యాన్ని వదులుకొని ధైర్యంతో పనిచేస్తే ఇతరులు సాధించలేనివన్నీ మీవల్ల అవుతాయి. స్థిరాస్తి కొనుగోలు పెట్టుబడుల్ పెట్టవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాలు గౌరవప్రదంగా సాగుతాయి. ఉద్యోగంలో జాగ్రత్త పెరుగుతుంది. 2, 3, 4 మిత్రవిరోధం అవమానం, అశాంతి. తిప్పట 5 నుంచి 8 ధర్మచింతన, ధనలాభం, వినోద విలాసాలు, శుభవార్త.

సవరణ

1-3-58 వ తేదీ "ఆంధ్ర జనత" లో 4 వ పేజీలో ప్రకటించబడిన హైదరాబాదు లామినేటెడ్ ప్రాడక్ట్సు లిమిటెడ్ వారి ప్రకటనలో బేక్‌వైట్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ అని వచ్చిన చోట్లన్నా బేక్‌లైట్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ అని చదువుకొనగలరు. ఈపొరపాటుకువిచారిస్తున్నాం.

మండల కాంగ్రెస్ కమిటీల పటిష్టత

ఢేబర్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

మండల కాంగ్రెస్ సంఘాలను పటిష్టం చేసేవిషయమై పార్లమెంట్ లోని కాంగ్రెస్ సభ్యులతో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నేడు చర్చలు జరిపారు.

అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి సుమారు 50 మంది పార్లమెంట్ సభ్యులు హాజరైనారు.

మండల కాంగ్రెస్ సంఘాలు మొదలుకొని ఎ. ఐ. సి. సి వరకుగల వివిధ కాంగ్రెస్ సంస్థల కార్యనిర్వహణ విధానం ప్రజాస్వామిక సూత్రాలకు మరింత అనుగుణ్యంగా ఉండేటట్లు చూడటం విషయంలో ఎక్కువ శ్రద్ధ వహిస్తామని శ్రీ ఢేబర్ అన్నట్లు తెలుస్తున్నది. దేశమంతటా సుమారు 8,000 మండల కాంగ్రెస్ సంఘాలు ఉన్నాయి. కాంగ్రెస్ సంస్థకు మూలాధారమైన మండల కాంగ్రెస్ సంఘాలకు ఇటీవల సవరించబడిన కాంగ్రెస్ నిబంధనావళిలో అధిక ప్రాముఖ్యం ఇవ్వబడింది. ఎ. ఐ. సి. సి. కార్యాలయం నుండి నేరుగా మండల కాంగ్రెస్ సంఘాలకు సూచనలివ్వడం అవసరమని భావించడుతున్నది. ఈ విషయంలో ముందుకు వచ్చి పార్లమెంటరీ కాంగ్రెస్ సభ్యుల సహకారం తీసుకోవాలని ఎ. ఐ. సి. సి భావిస్తున్నది.

మహాత్మాగాంధీ అభిమానపాత్రమైన నిర్మాణ కార్యక్రమాలకు ఇస్తున్న ప్రాధాన్యతను గురించి శ్రీ ఢేబర్ సభ్యులకు వివరించారట.

మండల కాంగ్రెస్ సంఘాలను పటిష్టం చేయటానికి ఎంతమంది పార్లమెంటరీ కాంగ్రెస్ సభ్యులు ముందుకు వస్తారన్న విషయం పరిశీలించటానికి మార్చి 9 వ తేదీన మరో సమావేశం జరగాలని పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ అబ్బురి రాయ్ చేసిన సూచనను సభ వారు ఆమోదించారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు

(1 వ పేజీ తరువాయి)

మార్పవలసిన అవసరంలేదని రహదార్ల శాఖమంత్రి వజీర్ అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు రాక్‌ఫోర్ట్ కేజిల్ లో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటుచేయటం అంతమంచి పనికాదనీ, అందువల్ల భవన సౌందర్యం చెడిపోగల ప్రమాదంఉందనీ ముఖ్యమంత్రి అనుబంధప్రశ్నలకు సమాధాన మిచ్చారు.

నిబ్బంది శిక్షణ కళాశాల అద్దెకు తీసుకొన్న బెల్లావిస్టా పాలెస్‌ను కళాశాల వారు కొంటామన్నారనీ, ఈ విషయంలో ఇంకా ఎట్టి నిర్ణయానికి రాము రాలేదనీ ముఖ్య మంత్రి అన్నారు.

అంతకు ముందు శ్రీ పి. వెంకటేశ్వర్లు గారి ప్రశ్నకు సమాధానమిస్తూ హైదరాబాద్‌లో ప్రభుత్వ భవనాలను అయిదుగురికి అద్దెకు ఇచ్చినట్లు రహదార్ల మంత్రి శ్రీ నరసింగరావు గారు వెల్లడించారు.

శాసనసభలో బడ్జెట్ పై చర్చ

(1వ పేజీ తరువాయి)

రాష్ట్రానికి దనసహాయం అందజేయటంలో కేంద్రప్రభుత్వం ఏదో పెద్ద ఔదార్యం చూపుతున్న దనటం సరికాదని శ్రీ వెంకటేశ్వరుఅన్నారు రాష్ట్రప్రభుత్వానికి చిన్నబుడ్జాలపై పన్నులు విధించటానికి కేంద్రంనిరాకరించినవిషయాన్ని ఈసందర్భంలో శ్రీ వెంకటేశ్వర్లు పెర్కొన్నారు పన్నులద్వారా రాష్ట్రప్రభుత్వం ఏటేటా 8 కోట్ల రూపాయలు చెలిస్తున్నదని ఆయన అన్నారు.

'బహుస్వల్పం'

నవీన సువర్ణయుగం బడ్జెట్ లో నాగార్జున సాగర్ ప్రాజెక్టునిర్మాణానికి కేటాయించిన మొత్తం (7 కోట్లు) బహుస్వల్పమనీ కనీసం 11 కోట్లరూపాయలైనా కేటాయిస్తే సమంజసంగా ఉండేదనీ శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం

ఆతర్వాత, పూర్వపు హైదరాబాదు ప్రభుత్వంలో వ్యవసాయశాఖా మాత్యులుగా పనిచేసిన శ్రీ ఎమ్. చెన్నారెడ్డి గారు మాట్లాడుతూ ప్రాంతీయ సంఘానికి సంబంధించిన నిబంధనావళి గెజిట్ లో ప్రకటించబడి నెలరోజులు దాటినప్పటికీ తెలంగాణా ప్రాంతీయ సంఘ సమావేశాన్ని ఇంతవరకు ఏర్పాటు చేయనందుకు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు. ఈ సంఘానికి అధ్యక్షుడు ఎన్నుకోబడితేనేగాని దాని పని సాగదు. ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేయటంలో కొంత ఆలస్యం జరిగినందు వల్ల పెద్దంత నష్టం ఏమీ జరగదంటూ కొద్ది రోజుల క్రితం రెవెన్యూ మంత్రి చేసిన వ్యాఖ్యానాన్ని బట్టి ఈవిషయం పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటో బోధపడుతున్నదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

ఉస్మాని యా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నియామకం విషయంలో తెలంగాణా సభ్యులతో సంప్రదించటంజరిగిందని వేరొక సందర్భంలో విద్యామంత్రి అన్నారని, కాని అది నిజం కాదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

బడ్జెట్ వివరాలను బట్టి చూస్తే, తెలంగాణాలో 2.50 కోట్లమిగులుఉన్నదనీ ఆంధ్రప్రాంతంలో 1.72 కోట్ల లోటు ఉన్నదని స్పష్టమౌతున్నదనీ శ్రీ చెన్నారెడ్డి అన్నారు. తెలంగాణాలో ఎక్కువ రెవెన్యూ(పన్నులు)వసూలుచేస్తూ దాని అభివృద్ధికి తక్కువ ధనం ఖర్చు చేస్తున్నారని కూడా శ్రీ చెన్నారెడ్డి అన్నారు. తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతమనీ, తెలంగాణా జిల్లాలన్నింటిలోను కలిసి ఒక్క గుంటూరు జిల్లాలో ఉన్నన్ని ఉన్నత పాఠశాలలైనా లేవని ఆయన అన్నారు.

గోదావరి నదీజలాలను మద్రాసుకు కరలించే విషయమై ఆంధ్ర, మద్రాసు ముఖ్య మంత్రుల మధ్య సంప్రదింపులు జరిగినాయని పత్రికలలో వచ్చిన వార్తల గురించి ప్రస్తావిస్తూ, నదీజలాలను వినియోగించే విషయంలో తెలంగాణా అవసరాలను ముందు తీర్చాలని శ్రీ చెన్నారెడ్డి అన్నారు మద్రాసుకు నదీజలాలను దానంచేయటానికి పూనుకొనే ముందు గోదావరి ఇచ్చంపల్లి వద్ద, పోచంపాడు వద్ద ప్రాజక్టులను నిర్మించటం అవసరం అన్నారాయన.

జి. కె. మంగరాజుగారిచే సం॥1931ము స్థాపించబడిన

పూర్ణయాత్ర సర్వీసు

గ్యారంటీ

1 విడి బోగీలు కాకుండా పూర్తి ట్రయిను.
2 మూడవ తరగతి వారికి కూడా నిలుచుటకు చాలినంత స్థలం.
3 ప్రచురించిన షెడ్యూలు తప్పక బయలుదేర్చుట
4 బండి బయలుదేరుటకు వారం రోజులకు ముందుగా ప్రయాణం విరమించుకొన్నచో పూర్తి డబ్బు వాపసు.
5 భోజనములకు సన్నబియ్యం, వెన్నతీసిన నెయ్యి, రెండుకూరలు పప్పు, పులుసు, చారు, మజ్జిగ, ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ, పింతకాయ, మిడుగు మిర్చి, మరియాలు పచ్చళ్ళున్నూ, కంది పొడి, ధనియాల పొడి, కారంపొడి, ముదలగునవి ఉపయోగించబడును.

సం॥ 1958ము ఏప్రిలు 26వ తేదీ ఉదయం గం. 5-00లకు అనగా తెల్లవారితే శనివారం

విజయవాడనుండి బయలుదేరి, సింహాచలం, పూరీ, భువనేశ్వరం, కలకత్తా, గయ, కాశీ, ప్రయాగ, అయోధ్య, లక్నో, హరిద్వారం, ఋషీకేశం, బదరీనాథ్, బ్రహ్మ నంగల్ డాం, శ్రీనగరు (కాశ్మీరు), అమృతసర్, ఢిల్లీ, మథురాబృందావన్, ఆగ్రా, కోటా, ఉజ్జయిని జాంనగర్, ద్వారక, లంకద్వారక, అహమ్మదాబాద్, సూరత్, బొంబాయి, నాసిక్, కోపరగాం (శ్రీ సాయిబాబా) పండరీపురం, హైదరాబాద్ మీదుగా 64 రోజులలో విజయవాడ చేరును.

విజయవాడ-బరంపురం మధ్య చేరువారికి ఆయా స్టేషనులలో రైలు ఆపబడును.

రైలు వగైరా చార్జీలు

భోజనం రెండుపూటల భోజనం, బదరీ, శ్రీనగరులకు రానుపోను, బస్సు చార్జీలతో సహా 1వ తరగతి రు. 690/- 3వ తరగతి రు. 450/- 3 సం॥లోపు వారికి ఉచితము. 3 మొదలు 12 సం॥ వారికి అర్ధ చార్జీలు, నేటికి 27 సం॥ముల అనుభవము గడించిన జి. కె. మంగరాజు గారి ఆధ్వర్యమున అన్ని యేర్పాటు గావింపబడును.

నూటయాభై మంది యాత్రికులకు మాత్రమే ఏర్పాటుగాన టిక్కెట్టుకి రు. 50/- అడ్వాన్సుగా పెంటనే ఈ క్రింది అడ్రస్సుకు పంపి మీ సీటు రిజర్వు చేసుకోవలెను. అడ్వాన్సు పోను మిగతా డబ్బు బయలుదేరు రోజున చెల్లించవలెను, పశ్చిమ సముద్ర తీరమున వున్న ద్వారక మొదలైన సాధారణ జనమునకు అవకాశము లేని యాత్రలు చేర్చబడెను.

వివరములకు:—

పూర్ణయాత్రా ట్రావెల్ సర్వీసు

హెడ్డాఫీసు: —
టెలిగ్రామ్: "విశ్వనాథ్" — పూర్ణా బిల్డింగ్సు
టెలిఫోన్ నెం. 874 & 575 — విశాఖపట్టణం-2

బ్రాంచి: —
టెలిగ్రామ్: "బెస్టుఫిల్మ్స్" — పూర్ణా పిక్చర్సు,
టెలిఫోన్ నెం: 8959 — పోస్టుబాక్సు నెం: 82, కింగ్స్‌వే, సికింద్రాబాద్

పూర్ణయాత్రా సర్వీసును గురించిన పూర్తి వివరములను తెలియజేయుటకు, అడ్వాన్సుగా టిక్కెట్లు బుక్ చేయుటకు, తదితర విషయములకు ఈ దిగువ పేర్కొనిన వారిని కూడా మా తరపున ఏజంట్లుగా యేర్పాటుచేయడమైనది.

భారత్ టాకీస్ — కరీంనగర్ | రాధాకృష్ణా టాకీస్ — మహబూబ్‌నగర్
ప్రేమ్ టాకీస్ — నల్గొండ | రాజరాజేశ్వర్ టాకీస్ — నిర్మల్
అశోక్ టాకీస్ - నిజామాబాద్ | చంద్రకాంత్ టాకీస్ — రాయచూర్
విక్రమ్ టాకీస్ — గద్వాల్ | హైహింద్ టాకీస్ — విజయవాడ
రామాటాకీస్ (చౌరస్తా) — వరంగల్ | లక్ష్మీటాకీస్ — డోర్నకల్
సుందర్ టాకీస్ — ఖమ్మం మెట్ | రామాటాకీస్ — కొత్తగూడెం
కమల్ టాకీస్ — శామీర్‌పేట్ | రామాటాకీస్ — జడిచర్ల

నేడే చూడండి! నేడే చూడండి!!

తెలుగు పౌరాణిక చిత్రాలలో ఒక మైలురాయి.....అన్ని వయస్సులవారు ఆనందించాలంటే ఈ చిత్రాన్నే చూడాలి

మధురమైన సంగీతాన్ని, అద్భుతమైన వినోదాన్ని మిళితంచేసి నిర్మించబడిన గొప్ప పౌరాణిక చిత్రం

— నందీ పిక్చర్స్ సమర్పించు —

శ్రీ కృష్ణ గారడి

(అను భీమార్జున గర్వ భంగం)

* జగ్గయ్య
* అమర్‌నాథ్
* ఎ. వి. సుబ్బారావు
* శివరావు
* చంద్రశేఖర్
* సూర్యకళ
* రేవతి
* జయలక్ష్మి లలితారావు
* రసరం

దర్శకత్వం వై. వి. రావు

సంగీతం పెండ్యాల

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

లక్ష్మి వరంగల్ — ప్రభాత్ నిజామాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

— ప్రభాత్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్ —

(Trupix)

FORM IV

Rule 8 of the Registration of Newspaper (Central) Rules 1956

1.	Name and Place of Publication:	Andhra Janatha, Milap Premises, Mukarramjahi Road, Hyderabad (Andhra Pradesh)
2.	Periodicity of Publication:	Daily
3.	Printer's Name: Nationality: Address:	Seeta Yudhvir, Indian, Milap Premises MukarramjahiRoad Hyderabad (A. P.)
4.	Publisher's Name: Nationality: Address:	Seeta Yudhvir, Indian, Milap Premises, MukarramjahiRoad Hyderabad (A. P.)
5.	Editor's Name: Nationality: Address:	K.S. Subrahmanyam, Indian, 7426, Khandoji Bazar, Secunderabad (A. P.)
6.	Name and Address of effective owners:	Janatha Trust: Trustees: (1) Sri V. B. Raju, Indian, Opp. FatchMaidan, Hyderabad-Dn. (2) Sri Janardhanrao Desai, Indian, Fatch Sultan Galli, Hyderabad-Dn.

I, Seeta Yudhvir, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Dated: February 28, 1958. (Sd.) Seeta Yudhvir Publisher.

హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్

1958-1959 సంవత్సరానికి ఇంటి విలువలు

ప్రకటన

1955 సంవత్సరపు హైద్రాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ చట్టంలోని 214 వ సెక్షను ప్రకారం, ఆదాయ సాధ్యమైనంతవరకు, 1958-1959 సంవత్సరానికి వార్షుఎసెస్ మెంట్ పుస్తకాలు పూర్తిచేయబడినవని, అవి 1958 మార్చి 8 వ తేదీ నుంచి దరుల్ షఫా, పబ్లిక్ గార్డెన్, సుల్తాన్ బజార్, ఖైరతాబాద్ లలోనున్న కార్పొరేషన్ (పన్నుల విభాగం) యొక్క సర్కిల్ కార్యాలయాలలో, తనిఖీ చేసుకొనడానికి లభింపగలవని సదరు చట్టంలోని 218 వ సెక్షన్ క్రింద ఇందు మూలముగా ప్రకటించబడినది.

సదరు చట్టంలోని 220 (1) వ సెక్షన్ క్రింద ఇంకను ప్రకటించడమేమనగా, సదరు ఎసెస్ మెంట్ పుస్తకాలలో వ్రాయబడిన, లెక్కించదగిన విలువలకు, వ్యతిరేకంగా చేయబడే ఫిర్యాదులు మ్యునిసిపల్ కార్పొరేషన్ (పన్నుల శాఖ) లో 1958 మార్చి 27 వ తేదీన గాని, ఆ లోపున గాని తీసుకొనబడును. ఆ విధమైన ఫిర్యాదులను ఆస్తి స్వంతదారులు తమంతట తాము లేక పవర్ ఆఫ్ ఎటార్నీ గంద వారు అదేశించే వ్యక్తి, వ్రాతపూర్వకంగా చేయవలెను. చట్టంలోని 221 (2) వ సెక్షను దృష్ట్యా, ఫిర్యాదు చేయువారు ఏ ఆధారములపై విలువ కట్టడాన్ని వ్యతిరేకిస్తారో ఆ ఆధారములన్నిటిని స్పష్టంగా కాని లేదా పూర్తిగా గాని పేర్కొనాలి. పిటిషనుతో పాటు, ఎక్కడైతే స్థలాలు అద్దెకివ్వబడినాయో ఆ బాడుగ ఇండ్ల అద్దెలను తెలుపుతూ ఒక పట్టికనుకూడా జతచేసి పంపవలెను. ఈ నిబంధనలను పూర్తిగా పాటించకుండా పంపబడే ఫిర్యాదులు ఎంత మాత్రం విచారించబడవు.

ఫిర్యాదు చేసినవారు, డిపార్టుమెంట్లనుంచి వారు పొందిన సరియైన ఎసెస్ మెంటు నోటీసులు, ఫిర్యాదులు అందని పక్షంలో మ్యునిసిపల్ కార్పొరేషన్ వారు ఏ విధమైన బాధ్యతను తీసుకొనరు. రేపటి పర్యంతమే చివర్తేదీ తమ ఫిర్యాదును పోస్టుద్వారా పంపదల్చుకొంటే, వారు అలా తమ స్వంత బాధ్యతపై చేయగలరు.

(సం) సి. ఎస్. శాస్త్రి, ఐ. ఏ. ఎస్.
మ్యునిసిపల్ కమిషనర్,
హైద్రాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్

తేదీ: 1-3-1958

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad.
Editor: K. S. Subrahmanyam